జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 268 | హైదరాబాద్, డిసెంబరు 08 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# తెలంగాణలో కొలువుదీరిన కొత్త సర్కార్..

## రేవంత్ రెడ్డి అనే నేను... తెలంగాణ సిఎంగా ప్రమాణ స్వీకారం

- పాలకులం కాదు.. ప్రజాసేవకులం..
- రాష్ట్రంలో ప్రజా పాలన మొదలయ్యింది
- ఏ కష్టమొచ్చినా ప్రజాభవన్‌కు రావచ్చు
- ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని ఈ ప్రాంత అభివృద్ధికే వినియోగిస్తా
- రైతులకు, విద్యార్థి, నిరుద్యోగ, అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేస్తా
- ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి తొలి ప్రసంగం



ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన అతిరధమహారధులు..


హైదరాబాద్ : తెలంగాణ సిఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన సభలో సిఎంగా రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎంగా భట్టి విక్రమార్కలతో రాష్ట్ర గవర్నర్ తమిళసై ప్రమాణ స్వీకారం చేయించారు. వారితో పాటు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తం కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజనర్సింహ, శ్రీధర్ బాబు, సీతక్క, సుదర్శన్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు లు కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సభకు కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖడ్గేలు హాజరైయ్యారు.

హైదరాబాద్: తెలంగాణ ప్రజల పోరాటాలు, త్యాగాల పునాదులపై రాష్ట్రం ఏర్పడిందని, ప్రజా పాలన మొదలైందని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే 'అభయహస్తం'పై ఆయన తొలి సంతకం చేశారు. అనంతరం దివ్యాంగురాలు రజనికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల (జీఓ)పై రెండో సంతకాన్ని చేసి ఆమెకు అపాయింట్‌మెంట్ లెటర్ జారీచేశారు. ప్రమాణ స్వీకారం పూర్తయిన వేదిక మీదనే రెండు ఫైళ్లపై సంతకాలు చేసిన రేవంత్‌రెడ్డి గవర్నర్ వెళ్లిపోయిన తర్వాత కృతజ్ఞత సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ మేం పాలకులం కాదు సేవకులం అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి కోసం ఉక్కు సంకల్పంతో సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యిందన్నారు.

**నేడు ఉదయం ప్రగతి భవన్‌లో ప్రజాదర్బార్**

అమరుల ఆశయ సాధనకు ఇందిరమ్మ రాజ్యం ప్రతినబూనిందని, అందుకే ఈ ప్రభుత్వంలో ప్రజలే భాగస్వాములని, ఒక ముఖ్యమంత్రిగా తాను ఈ మాట ఇస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఇంతకాలం ప్రగతి భవన్‌గా ఉన్న భవనం ఇప్పుడు జ్యోతిబా పూలే ప్రజా భవన్‌గా మారుతుందని, నేడు (శుక్రవారం) ఉదయం 10 గంటలకు ప్రజా దర్బార్ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రజాదర్బార్‌కు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని ఈ ప్రాంత అభివృద్ధికే వినియోగిస్తామని, కార్యకర్తల కష్టాన్ని, శ్రమను గుర్తుపెట్టుకుని గుండెల్లో పెట్టుకుంటానని ఆయన పేర్కొన్నారు. ప్రగతిభవన్ చుట్టూ ఉన్న కంచెను తొలగించామన్నారు. నా తెలంగాణ కుటుంబం ఎప్పుడు రావాలన్నా ప్రగతిభవన్‌కు రావొచ్చని రేవంత్ పిలుపునిచ్చారు.

**కార్యకర్తల కష్టాన్ని, శ్రమను గుర్తు పెట్టుకుంటా**

రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజలే భాగస్వాములు అని, సంక్షేమ, అభివృద్ధి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామన్నారు. మీ బిడ్డగా, మీ సోదరుడిగా మీ బాధ్యతలను తాను నిర్వహిస్తానన్నారు. కార్యకర్తల కష్టాన్ని, శ్రమను గుర్తు పెట్టుకుంటానని ఆయన తెలిపారు. పదేళ్లుగా కష్టపడిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటానని, విద్యార్థి, నిరుద్యోగ, అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేస్తానని రేవంత్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, ప్రియాంకతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ సిఎంలు, సీనియర్ నేతలు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. దీంతో ఎల్బీ స్టేడియం పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది.

## ఆరు గ్యారెంటీలపై సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనుముల రేవంత్ రెడ్డి తొలి సంతకం ఆరు గ్యారెంటీలపై చేశారు. ఆరు గ్యారెంటీల ఫైలుపై సంతకం చేసిన అనంతరం రెండో సంతకం దివ్యాంగురాలు రజిని నియామక పత్రంపై రెండో సంతకం చేశారు. ఎల్బీనగర్ లో నిర్వహించిన సభలో ముందుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం తొలి సంతకం ఆరు గ్యారెంటీలపైనే చేశారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు.

**మహాలక్ష్మి పథకం..** మహిళకు ప్రతి నెలా రూ. 2500 తోపాటు.. రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా దీనిని రూపొందించారు.

**రైతు భరోసా..**ముఖ్యంగా రైతులకు లబ్ధి చేకూర్చేందుకు రైతులు, కౌలు రైతులకు ప్రతి ఏటా రూ.15,000, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12,000 తమ ఖాతాల్లో జమ చేసేలా గ్యారెంటీని ఏర్పాటు చేసింది. దీంతో పాటూ వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించింది.

**గృహజ్యోతి పథకం..**తెలంగాణ కోసం పోరాడిన వారికి 200 గజాల ఇంటి స్థలం ఇస్తామన్నారు. అలాగే 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చారు.

**ఇందిరమ్మ ఇళ్ల పథకం..** ఇళ్లు నిర్మించుకుంటామనే ప్రతి పేదవాడికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేయనున్నట్లు తెలిపారు. (మిగతా 2లో..)

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం


ప్రసంగం అనంతరం రేవంత్ రెడ్డి.. ఆరు గ్యారెంటీల అభయహస్తం అమలు ఫైలుపై తొలి సంతకం చేశారు. అనంతరం రజిని అనే దివ్యాంగురాలికి ఉద్యోగాన్ని కల్పిస్తూ సంతకం చేశారు. రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం.. తొలి సంతకం అభయహస్తం ఫైలుపై.. ఆ తర్వాత రజిని అనే దివ్యాంగురాలికి ఉద్యోగం కల్పిస్తూ సంతకం చేసి మాట నిలబెట్టుకున్నారు.

## తెలంగాణ నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ కటికల శివ భాగ్యారావు...

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి **ఆల్ తెలుగు ప్రజాపార్టీ** వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కటికల శివ భాగ్యారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారంజకమైన పాలన అందించాలని రాష్ట్రంలో అధిక సంఖ్యాకులైన అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



## సచివాలయంలో సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్ రెడ్డి..


ప్రమాణ స్వీకారం చేసిన రోజే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రగతి భవన్ ను జ్యోతిబా పూలే ప్రజాభవన్‌గా మారుస్తామనీ.. అక్కడ రేపు ఉదయం ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ప్రకటించారు.
(మిగతా 2లో..)

## తెలంగాణలో మంత్రులకు శాఖల కేటాయింపు..


(మిగతా 2లో..)

స్నేహ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
SNEHA MACS
SNEHA CLUB
PAY BACK TO SOCIETY
(Redd . No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
డిసెంబర్ 6న
బాబా సాహెబ్ అంబేడ్కర్
వర్ధంతి జ్ఞాపకార్థం
23
మీ డిపాజిట్ పై 13% వడ్డీ
ఇవ్వబడును.
ఈ సువర్ణావకాశం
డిసెంబర్ 31 వరకు
డిపాజిట్ చేసిన వారికి మాత్రమే
ఆంధ్రప్రదేశ్ - విశాఖపట్నం : 0891-2791205, 9246663046, 7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ- హైదరాబాద్: 040-29299989, 7660027682 పొన్నూరు: 9618444604
ఆంధ్రప్రదేశ్ డోర్ నెం. 50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం- 530016
తెలంగాణ: డోర్. నెం. 6-29-3, మూడవ అంతస్తు, దేలత్ ప్లాజా, లక్డికపూల్. హైదరాబాద్ -500004
E-mail:snehamacsltd@gmail.com

## ఆరు గ్యారెంటీలపై సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం

(మొదటి పేజీ తరువాయి)

యువ వికాసం..
యువతీ, యువకులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. విద్యార్థులకు రూ.5 లక్షలతో విద్యా భరోసా కార్డు అందజేస్తామన్నారు. దీని ద్వారా కళాశాల విద్య పూర్తి చేసిన యువతకు రూ.5 లక్షలు ఇస్తామని ప్రకటించారు. యువ వికాసం కింద విద్యార్థులకు కోచింగ్ ఫీజులు చెల్లించనున్నారు. అదే విధంగా నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రణాళికలు రచిస్తామన్నారు. ఈ ఆరు గ్యారెంటీలపై సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం చేశారు.

## తెలంగాణలో మంత్రులకు శాఖల కేటాయింపు..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మంత్రులుగా ప్రమాణం చేసిన 11 మందికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాఖలు కేటాయించారు.

హోమ్ మంత్రి– ఉత్తమ్ కుమార్‌రెడ్డి
మున్సిపల్ శాఖ మంత్రి – కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
ఆర్థికశాఖ మంత్రి – డి.శ్రీధర్‌బాబు
నీటి పారుదలశాఖ మంత్రి – పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
మహిళా సంక్షేమశాఖ మంత్రి – కొండా సురేఖ
డిప్యూటీ సీఎం, రెవెన్యూశాఖ మంత్రి – భట్టి విక్రమార్క
వైద్య ఆరోగ్యశాఖ మంత్రి – దామోదర రాజనర్సింహ
పౌరసరఫరాలశాఖ మంత్రి – జూపల్లి కృష్ణారావు
బీసీ సంక్షేమశాఖ మంత్రి – పొన్నం ప్రభాకర్
గిరిజన సంక్షేమశాఖ మంత్రి – సీతక్క
రోడ్లు, భవనాల శాఖ మంత్రి – తుమ్మల నాగేశ్వరరావు

## సచివాలయంలో సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్ రెడ్డి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణ స్వీకార వేదికపైనే దివ్యాంగురాలు రజినీకి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తూ.. ఆర్డర్ కాపీపై సంతకం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమెకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సచివాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. వేద పండితులు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం తెలంగాణ కేబినెట్ సమావేశం ప్రారంభమైంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ తొలి సమావేశం జరుగుతోంది. సమావేశానికి హాజరైన 11 మంది మంత్రులు హాజరయ్యారు.

**ఆంక్షలు ఎత్తివేత..**

ఇన్నాళ్లు తెలంగాణ సీఎం అధికార నివాసంగా ఉన్న ప్రగతి భవన్ పరిసరాల్లో ఉన్న ట్రాఫిక్ ఆంక్షలను పోలీసులు తొలగించారు. ప్రగతిభవన్‌లోకి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన బ్యారికేడ్లు తొలగించే పనులు మొదలయ్యాయి. గ్యాస్ కట్టర్స్‌తో కట్ చేసి బ్యారికేడ్లను తొలగిస్తున్నారు. రెండు రోజుల్లో పూర్తిగా తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఇంటెలిజెన్స్ చీఫ్‌గా శివధర్‌రెడ్డి ..సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీగా శేషాద్రిల నియామకం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్ : తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బి. శివధర్ రెడ్డి నియామకం అయ్యారు. సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీగా శేషాద్రిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే మరికొంత మంది అధికారులను రేవంత్ మార్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రెండో సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డి.. రెండు దస్త్రాలపై సంతకాలు చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీల దస్త్రంపైనే ఆయన తొలి సంతకం చేశారు. ఆ తర్వాత దివ్యాంగురాలు రజినీకి ఉద్యోగ నియామక ఉత్తర్వులపై రెండో సంతకం చేశారు.

## మిషన్ భగీరథ నీటిని వెంటనే సరఫరా చేయాలి: న్యూడెమోక్రసీ నాయకులు ముసలి సతీష్ డిమాండ్

చర్ల డిసెంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి:చర్ల మండలంలో లింగాపురం పాడు గుంపెనగూడెం తేగడ కలివేరు పలు గ్రామాలలో గత 10 రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీపార్టీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు.మిషన్ భగీరథ నీళ్ల రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నార ని తాగడానికి కూడా నీరు లేక నానా ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అవి రాకపోయినా పట్టించుకునే పరిస్థితిల్లో అధికారులు ప్రజాప్రతితులు లేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు వెంటనే జోక్యం చేసుకొని వెంటనే మిషన్ భగీరథ నీళ్లను సరఫరా చేయాలని వారి సందర్భంగా కోరారు అసలు మిషన్ భగీరథ నీళ్ళు రాకపోవడానికి అంతర్యాయం ఏమిటి అనేది అధికారులు తెలియజేయకపోవడం ఇది చాలా దుర్మార్గమైన పరిస్థితి ప్రజలు ఇబ్బంది పడతా ఉన్నా అధికారులు నిమ్మకు నీరు పట్టినట్టుగా ఎందుకు అలా ఉంటున్నారు ఇప్పటికైనా తక్షణమే మిషన్ భగీరథ నీళ్లు వచ్చే విధంగా అధికారులు సహకరించాలని లేనియెడల సిపిఐ ఎంఎల్ నీలమద్రాక్ష ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడం జరుగుతుంది ప్రభుత్వం మారిందన్న ఈ మిషన్ భగీరథ నీళ్లు ఆఫ్ చేశారు తక్షణమే నీళ్ల సమస్య పరిష్కరించాలని న్యూ డెమోక్రసీగా హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో మండల నాయకులు కనితి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# రేవంత్‌కు ప్రముఖుల అభినందనల వెల్లువ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతికి, పౌరుల సంక్షేమానికి అన్ని విధాల తోడ్పాటు అందిస్తానని ట్వీట్‌లో పేర్కొన్నారు మోదీ. ''తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి అభినందనలు. రాష్ట్ర ప్రగతికి, పౌరుల సంక్షేమానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తానని నేను హామీ ఇస్తున్నాను." అంటూ ట్వీట్ చేశారు.

**ప్రధాని మోదీ ట్వీట్**

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు మాజీ మంత్రి హరీష్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. హామీల అమలు దిశగా ప్రభుత్వం పనిచేయాలని ట్వీట్‌లో పేర్కొన్నారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్ రెడ్డికి విషెష్ అందించారు



మెగాస్టార్ చిరంజీవి. తెలంగాణ రాష్ట్రం రేవంత్ నాయకత్వంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.
టీడీపీ నేత నారా లోకేష్ కూడా రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.
తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం పరిఢవిల్లాలి.. రేవంత్, భట్టికి సీఎం జగన్ శుభాకాంక్షలు
తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వానికి అభినందనలు. ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు శుభాకాంక్షలు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సోదరభావం, సహకారం పరిఢవిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.. అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.
సీపీఐ రామకృష్ణ శుభాకాంక్షలు..
ఇదిలాఉంటే.. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ కలిసి పని చేశాయని అన్నారు. తెలంగాణలో తమ పార్టీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు భారీ మెజార్టీతో గెలిచారని అన్నారు. ఈ ప్రభుత్వం రాబోయే రోజుల్లో రెండు రాష్ట్రాల మధ్య సామరస్య వాతావరణం ఉండే విధంగా చూడాలని సూచించారు. కేంద్రం తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీల అమలు కోసం నిలదీసేందుకు రేవంత్ రెడ్డి ముందుకు రావాలని అన్నారు.

**సిఎంగా ప్రజా సేవలో విజయవంతం కావాలి.. రేవంత్ కు చంద్రబాబు గ్రీటింగ్స్**

తెలుగుదేశం పార్టీతో తెలంగాణ నూతన సీఎం రేవంత్ రెడ్డి గతానుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టీడీపీ అధినేత చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా రేవంత్ రెడ్డి గుర్తింపు పొందారు. రాష్ట్ర విభజన అనంతరం జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో ఆ బంధం వీడింది. టీడీపీకి రాజీనామా చేసిన రేవంత్ రెడ్డి 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి అంచెలంచెలుగా ఎదిగి, నేడు సీఎం పదవిని అధిష్ఠించారు. ఈ నేపథ్యంలో, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. తన ట్వీట్ లో ఎనుముల రేవంత్ రెడ్డి గారు అంటూ గౌరవంగా సంబోధించారు. "తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన ఎనుముల రేవంత్ రెడ్డి గారికి అభినందనలు. తన పదవీ కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజాసేవలో రేవంత్ రెడ్డి విజయవంతం కావాలని కోరుకుంటున్నాను'' అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపిన బిఎస్‌రాములు



హైదరాబాద్: మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా ప్రగతి భవన్ పేరు మార్చడం తోపాటు స్వభావం కూడా మార్చిప్రజా దర్బార్ గా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఓబీసీ సమాఖ్య తరఫున అభినందనలతోపాటు ధన్య వాదాలు. మహాత్మా జ్యోతి రావు పూలే ఆధునియత భారతీయ జాతి నిర్మాత. సామాజిక శాస్త్ర వేత్త. దేశంలో పేద బాల బాలికలందరికి విద్య అందాలని , పాఠశాలలు స్థాపించారు. వితంతువులు తాను పోవద్దని ఆశ్రయం కల్పించారు. కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసారు. మద్యపానం నిషేదం కోసం బ్రిటిష్ వారిని ఒప్పించారు. సంఘం సంస్కర్త, విద్యావేత్త సామాజిక విప్లవ కారుడు మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టడం ద్వారా గొప్ప స్ఫూర్తి ను ఒఅందించారు. ప్రజలెన్నుకున్న ప్రతినిధి ప్రజలకు దొరకకుండా పెట్టిన కంచెలు. గేట్లను తొలగించి ప్రజలకు అందుబాటులో కి తెచ్చిన ముఖ్యమంత్రి నిర్ణయం ప్రశంసనీయం. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడానికి నిర్ణయించి అందరికీ తలుపులు తెరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఓబీసీ సమాఖ్య తరఫున ధన్య వాదాలు.

## తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ డిమాండ్**




కారేపల్లి డిసెంబర్ 07 ప్రజాపాలన ప్రతినిధి:గత నాలుగు రోజులుగా తుఫాను మూలంగా కురుస్తున్న వర్షాల మూలంగా జిల్లాలో వేలాది ఎకరాలలో వరి, మిర్చి, పత్తి ,మొక్కజొన్న తదితర పంటలు రైతులకు చేతికి వచ్చే టైం లో పూర్తిగా తడిసి దెబ్బతిన్నాయి .దీని మూలంగా లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి రైతాంగం నష్టపోయి నారు. సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని పంట నష్టం సర్వే చేపట్టాలని మిర్చికి ఒక లక్ష వరి, పత్తి, మొక్కజొన్న వివిధ రకాల పంటలకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్, మండల నాయకులు కే శ్రీనివాసరెడ్డి ,అలం చంద్రయ్య, గురవయ్య ,వై జానకి, సంపత్ ,సుగుణ ,వెంకన్న, బైరవల్ల లక్ష్మయ్య ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి శుభాకాంక్షలు

**నేడు ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రులకు అభినందనలు. న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి.**



గోదావరిఖని డిసెంబర్ 03 ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రులకు నేడు ప్రమాణ స్వీకారం చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా వారికి న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి అభినందనలు తెలిపారు. తెలంగాణ ప్రజలు మార్పు కోసం తీర్పును ఇచ్చారు అని దానిని గౌరవించి నూతన ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలి అని హితవుపలికారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ,అమరుల త్యాగాలను మరవకూడదు అని అన్నారు. ప్రజా ఆమోద యోగ్యమైన పాలన అందించాలి అని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నూతన మంత్రులకు న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

## పొంగులేటి పేరెత్తగానే కేరింతలు

**మంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవంలో దద్దరిల్లిన ఎల్బీ స్టేడియం.**

**తెలంగాణ మూడో అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ లో శ్రీనివాసరెడ్డికి చోటు.**




హైదరాబాద్ డిసెంబర్ 07 ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ మూడో శాసనసభ ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరెత్తగానే వేదిక కేరింతలతో హోరెత్తింది. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరెత్తగానే ఎల్బీ స్టేడియం ఒక్కసారిగా కేరింతలతో దద్దరిల్లింది. గవర్నర్ తమిళిసై రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేయించిన వెంటనే పొంగులేటి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు.గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపిన అనంతరం నేరుగా వెళ్లి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలతో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు పొంగులేటి అభివాదం చేసి...ఆశీర్వాదం తీసుకున్నారు.

## అయ్యప్ప స్వామికి ఘనంగా అభిషేకాలు



కారేపల్లి డిసెంబర్ 07 ప్రజాపాలన ప్రతినిధి: కారేపల్లి లో సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప పీఠం వద్ద అయ్యప్ప మాలదారులు పూజారి నాగసాయి శర్మ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా పూజలు నిర్వహించారు. మండల దీక్షలో భాగంగా చివరి బుధవారం అవటంతో అయ్యప్ప స్వామి ఎంతో ప్రీతి అయినా అభిషేకాలను అంగరంగ వైభవంగా జరిపారు. పండ్ల రసాలు, కుంకుమ, గంధం విభూదిలతో అభిషేకాలు కన్నుల పండుగగా సాగాయి. గాయకులు పాలిక శ్రీనివాస్, కట్టా రమేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప భజనలతో ప్రాంగణం సందడిగా మారింది. అయ్యప్ప స్వామి భక్త ఆరాధనలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పాలిక సారయ్య, గుగులోతు రాందాస్, శంకర్, సంగు సాయి, పాలిక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామి దేవస్థానంకు మైకు సెట్ విరాళం



కారేపల్లి డిసెంబర్ 07 ప్రజాపాలన ప్రతినిధి: కారేపల్లి వెంకటేశ్వర దేవస్థానం సంత దేవాలయమునకు దిరిశాల నిరాజ్ కుమార్ ఎన్ఆర్ఐ 15 వేల రూపాయల మైకు సెట్ విరాళం అందించారు. గత కొంత సంవత్సరాల నుంచి వెంకటేశ్వర దేవాలయం కు ప్రత్యేక పూజలు ప్రతిరోజు నిర్వహించుతున్న మైకు లేకపోవడం పట్ల మట్టి విషయాన్ని దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య దాతకు తెలియజేయడంతో వెంటనే స్పందించి మైక్ సెట్ అందించారు. దేవాలయం నందు ప్రతిరోజు నిత్య పూజలో భాగంగా పూజలు సమర్పిస్తుంటారు. వెంకటేశ్వర స్వామి భక్తి పాటలు వేయుటకు మైకు చెట్టు ద్వారా వినిపించుటకు అవకాశం కల్పించారు. వెంకటేశ్వర దేవస్థానం ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఐలయ్య, ధర్మకర్త సోమంద రాములు, ఆలయ పూజారి, ఎండోమెంట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారానికి సర్వం సిద్ధం..

## సిద్దిపేటలో టార్గెట్ 1.51 లక్షల మొక్కలు

## అందుబాటులో 20 రకాలకు పైగా..

## పనిలో నిమగ్నమైన అధికారులు



సిద్ధిపేట, డిసెంబరు 7: 2024-25 సంవత్సరానికి గానూ సిద్ధిపేట జిల్లావ్యాప్తంగా హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. 20 రకాలకు పైగా మొక్కలను పలు నర్సరీలలో పెంచుతున్నారు. సిద్ధిపేట జిల్లా వ్యాప్తంగా 21 లక్షల మొక్కలు నాటేలా నిర్ధేశిత లక్ష్యాన్ని పెట్టుకున్న అధికారులు పలు ప్రణాళికలు రూపొందించారు. నూతన ప్రభుత్వం ఏర్పడగానే, ప్రభుత్వ సూచనల మేరకు మొక్కలను ఆయా గ్రామాలు, పట్టణాల్లో హరిత హారతం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసేలా ఆయా శాఖల అధికారులు సమాయత్తమయ్యారు.

జిల్లాలో..

జిల్లాలోని నాగులబండ వద్ద ఏర్పాటు చేసిన తేజోవనంలో ఫారెస్ట్ అధికారులు దాదాపు 2 లక్షల మొక్కలను పెంచుతున్నారు. జిల్లావ్యాప్తంగా పలు గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి లక్షలాది సంఖ్యలో మొక్కలను పెంచుతున్నారు. సిద్ధిపేటలోని రంగనాయకసాగర్ వద్ద దాదాపు 12 ఎకరాల్లో మున్సిపల్ కౌన్సిల్, అధికారులు 43 వార్డు స్థాయిల పట్టణ ప్రకృతివనం, బృహత్ పట్టణ ప్రకృతి వనం (తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు పెంచే క్రమం), ఫ్రీడమ్ పార్కును ఏర్పాటు చేశారు. హరితహారం ప్రత్యేకాధికారి ఐలయ్య పర్యవేక్షణలో 1.51 లక్షల మొక్కలను సంరక్షిస్తున్నారు.

అందుబాటులో 20 రకాల మొక్కలు

పట్టణ ప్రకృతి, బృహత్ ప్రకృతి వనం, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాల్లో లక్షలాది సంఖ్యలో మొక్కలను సిబ్బంది సంరక్షిస్తున్నారు. వీటిలో వేప, నిమ్మ, చింత, కదంబా, దానిమ్మ, ఉసిరి, నురువరాలు, నందివర్ధని, స్పతోడియా, లగిస్టోమియా, పొగడ, సీతాఫలం, జామా, బాదం, బహునియా, శుక్రేశియా, భోగాన్విల్లియా, అకాలిఫా, ఆకాశమల్లె, బిగ్నోనియా, టేకోమా (ఆరెంజ్), సినల్పెనియా, నికోడియా, రెడ్ నైట్ క్యిన్, పలు రకాల పూలు, పండ్లు తదితర 20 రకాలకు పైగా మొక్కలున్నాయి. ప్రతి ఇంటింటికీ ఏయే మొక్కలు అవసరమున్నాయో ప్రజల నుంచి సమాచారం సేకరించి హరితహారం కార్యక్రమంలో భాగంగా అందజేయనున్నారు.

మున్సిపల్ బడ్జెట్‌లో 10 శాతం కేటాయింపు

సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల వంటి మున్సిపాలిటీల్లోని తదితర ప్రాంతాల్లో నాటిన మొక్కలను పర్యవేక్షించేందుకు మున్సిపల్ బడ్జెట్‌లో ఏడాదికి పదిశాతం చొప్పున పచ్చదనం కోసం ఖర్చు చేస్తున్నది. వీటిలో పలు మొక్కల కొనుగోలు, సిబ్బంది నెలసరి వేతనాలు, ఎర్రమట్టి వినియోగం, హరితహారంలో భాగంగా నాటిన చెట్లకు ట్రాక్టర్లకు జీపీఎసను అనుసంధానం చేసి పలు ట్యాంకుల ద్వారా నీరందించేందుకు, తదితర వాటి కోసం వినియోగిస్తున్నారు. పట్టణంలో పలు బోర్ల ద్వారా డివైడర్‌పై నాటిన మొక్కలకు డ్రిప్ సిస్టమ్ ద్వారా నీరును అందించనున్నారు

ఆకుపచ్చ సిద్ధిపేటగా మారుస్తాం - సంపత్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సిద్ధిపేట

అన్నిరంగాల్లో ముందున్న సిద్ధిపేటను, పచ్చదనంలో కూడా ముందుండేలా మున్సిపల్ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నాం. పట్టణ ప్రకృతి వనం కోసం ప్రతి ఏడాది బడ్జెట్‌లో పది శాతం కేటాయిస్తున్నాం. పట్టణ ప్రజలందరికీ మంచి వాతావరణం, స్వచ్ఛమైన గాలిని అందించాలన్న ఉద్దేశంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సహకారంతో సిద్దిపేటను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం. నాటిన మొక్కలు ఎండిపోతే వాటి స్థానంలో మరొకటి నాటడం, బతికున్న మొక్కలకు ఎప్పడికప్పుడు ఎరువు, నీరును అందించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకుని పర్యవేక్షిస్తున్నాం.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు




మధిర రూరల్ డిసెంబర్ ఏడు ప్రజాపాలన ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ నియోజవర్గ శాసనసభ్యుడిగా మధిరకు నియోజవర్గం లో మధిరకు మంచి రోజులు వస్తాయని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారుతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా భట్టి.మధిర రూపు రేఖలు మారుస్తానని ముందే చెప్పిన భట్టి విక్రమార్క.రాష్ట్ర రాజకీయాల్లో చరిత్రగా నిలిచిపోనున్న మధిర.రాష్ట్రంలో అత్యంత గుర్తింపు పొందిన వ్యక్తుల్లో నెంబర్ 2 గా నిలిచిన బట్టి విక్రమార్కనాలుగోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి కీలక పాత్ర పోషించిన బట్టి విక్రమార్క.బీఆర్ఎస్ పార్టీ అసత్య ఆరోపణలను తిప్పికొట్టి భట్టి విక్రమార్కకి అత్యంత మెజార్టీ ఇచ్చిన మధిర ప్రజలు.మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే ఆలోచనలో బట్టి విక్రమార్కమధిర నియోజకవర్గ ప్రజల ఓటు అనే వజ్రాయుధంతో అభివృద్ధిని పరుగులు పెట్టించనున్న బట్టిమధిర నియోజకవర్గం లో తిరుగులేని శక్తిగా ఎదిగిన బట్టి విక్రమార్కమధిర నియోజకవర్గ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా బట్టి విక్రమార్క అభివృద్ధి చేపడుతారని పలువురు ప్రముఖులు ప్రజాప్రతినిధులు కోరుకుంటున్నారు

## తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్ ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



మధిర మండలం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నేడు ఎల్బీ స్టేడియంలో నూతన మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న తెలంగాణ రాష్ట్ర కి మంత్రులుగా ప్రమాణం చేస్తున్న శ్రీ మల్లు భట్టి విక్రమార్క ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి తరలి వెళ్లిన మధిర మండల కాంగ్రెస్ నాయకులు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు దెందుకూరు సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ జిల్లా నాయకులు చెరుకూరి నాగార్జున కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి లీగల్ సెల్ అధ్యక్షులు చావలి రామరాజు బీసీ సెల్ మండల అధ్యక్షులు సిలువేరు బుచ్చి రామయ్య డివిజన్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు ఆదిమూలం పుల్లారావు ఆదిమూలం శ్రీనివాస్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్కకు శుభాకాంక్షలు తెలిపిన అనిల్ కుమార్ నెహ్రూ



మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పలువురు శ్రీనిధి కాలేజీ విద్యాసంస్థల అధినేత అనిల్ కుమార్ నెహ్రూ వారి సిబ్బంది బట్టి విక్రమార్క ప్రమాణస్వీకారానికి హైదరాబాద్ తరలి బట్టి విక్రమార్క శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ మధిర ప్రజల మనిషి ప్రజాసేవకు అంకితమైన మనిషి రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా దేశంలోనే ఒక గుర్తింపు ఉన్న వ్యక్తిని రానున్న రోజుల్లో మధిర నియోజవర్గ అభివృద్ధిలో ముందుకెళ్తారని వారు తెలిపారు పలువురు ప్రముఖులు మధిర రైతుబిడ్డ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా మధిర అడ్డగా నియోజవర్గ ప్రజలు తరఫున సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల శేషగిరిరావు అడ్వకేట్ అవ్వ విజయలక్ష్మి చిరు వ్యాపారస్తులు పలువురు వ్యాపారస్తులు పలు సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేసారు రానున్న రోజుల్లో నియోజవర్గ అభివృద్ధిలో మల్లు భట్టి విక్రమార్క మధిర అభివృద్ధిలో దూసుకుని వెళ్తుందని వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు


## భారీ మెజార్టీ సాధించిన ఎమ్మెల్యే కు అభినందనల వెల్లువ



కుత్బుల్లాపూర్, (ప్రజా పాలన ) : రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా హ్యాట్రిక్ గెలుపుతో 85576 ఓట్ల మెజారిటీని సాధించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్దకు భారీగా చేరుకొని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భారతదేశం యొక్క ఉత్పత్తి యొక్క వృద్ధిపై గౌరవ రైల్వే శాఖామంత్రి ప్రెస్ కాన్ఫరెన్స్




హైదరాబాద్: దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక ప్రధాన దశ గా మారింది. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో తయారీ రంగం 40-50 సంవత్సరాలు స్థిరంగా తగ్గిపోయింది లేదా ఇబ్బందుల్లో ఉంది. అతి త్వరలో 1 ట్రిలియన్ డాలర్ల ఎగుమతులకు సిద్ధంగా వున్నాము .ఇప్పుడు ఆ పరిస్థితికి మేము చేరుకున్నాము ్ నేడు మన ఎగుమతులు 762 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇందులో 453 బిలియన్ డాలర్ల-వస్తువుల ఎగుమతి, 309 బిలియన్ డాలర్లు - సేవల ఎగుమతి. దేశంలో కనీసం 2 రెట్లు సాధారణంగా ఉపాధి సృష్టించబడుతుంది. ఇంతకుముందు నెలకు దాదాపు 6 లక్షలు (సంవత్సరానికి 70 లక్షలు) ఉండే ఉపాధి నేడు సగటున నెలకు 14-15 లక్షలకు (సంవత్సరానికి 1 కోటి 80 లక్షలు) తగ్గింది. ఒక వేళా మనం 10-12-15 సంవత్సరాల క్రితం మాట్లాడినట్లయితే, గరిష్ట ఎగుమతి పెట్రోలియం, తరువాత ఇతర సాంప్రదాయ వస్తువులను ఎగుమతి చేయాలి. అయితే, కొత్త వస్తువులు వేగంగా ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయి. మొబైల్ ఫోన్‌ల ఎగుమతి గత సంవత్సరం 11 బిలియన్ డాలర్లు (సుమారు రూ.90,000 కోట్లు). ఈ ఏడాది మొబైల్ ఫోన్ల తయారీ దాదాపు 50 బిలియన్ డాలర్లు (సుమారు రూ.4,00,000 కోట్లు) ఉ ండబోతోంది. ఎగుమతులు 15 బిలియన్ డాలర్లు (రూ.1,25,000 కోట్లు) మించిపోతాయి. ఇంతకుముందు, బొమ్మలు మాత్రమే దిగుమతి చేసుకునేవి. నేడు బొమ్మల ఎగుమతులు రూ.4,000 కోట్లకు చేరుకున్నాయి.

ఈ 2022-23 ఎగుమతి డేటాను చూసినట్లయితే:

పెట్రోలియం - 97 బిలియన్ డాలర్లు

ఫార్మాస్యూటికల్స్ - 19 బిలియన్ డాలర్లు

టెలికాం పరికరాలు - 12 బిలియన్ డాలర్లు

ఎలక్ట్రికల్ మెషినరీ - 11 బిలియన్ డాలర్లు

అల్యూమినియం - 8 బిలియన్ డాలర్లు

మోటారు వాహనాలు - 8.7 బిలియన్ డాలర్లు

ఎలక్ట్రానిక్ భాగాలు - 4 బిలియన్ డాలర్లు

ఇనుము మరియు ఉక్కు - 13 బిలియన్ డాలర్లు

టి డి కె (జపనీస్ కంపెనీ) భారతదేశంలో మొబైల్ ఫోన్ బ్యాటరీలను తయారు చేస్తామని ప్రకటించింది. మొబైల్ ఫోన్‌లకు ఉపయోగించే కేసింగ్‌ను నేడు టాటా తయారు చేస్తోంది.

# భారీ ప్రక్షాళన దిశగా జగన్



నెల్లూరు, డిసెంబర్ 7,ఏపీ సీఎం జగన్ భారీ ప్రక్షాళనకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో అధికార బీఆర్ఎస్ దెబ్బ తినడంతో జగన్ సైతం ముందస్తు చర్యలు చేపడుతున్నారు. కెసిఆర్, జగన్ ఒకటే నన్న భావన ప్రజల్లో ఉంది. గత నాలుగున్నర సంవత్సరాలుగా కేసీఆర్ జగన్ అనుసరించారని ఏపీలోవిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అటువంటి కెసిఆర్ ఓటమితో జగన్లో అంతర్మథనం ప్రారంభమైనట్లు తెలుస్తోంది. కెసిఆర్ విషయంలో జరిగిన తప్పులు.. ఏపీలో తన విషయంలో జరగకూడదని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అవసరమైతే కొంతమంది నాయకులను వదులుకొని కొత్తవారికి టిక్కెట్ ఇవ్వాలని చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి తెలంగాణలో సంక్షేమ పథకాలతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయి. సంక్షేమంతో పాటు అభివృద్ధిని కేసీఆర్ ప్రాధాన్యం ఇచ్చారు.కానీ ఆయనకు ఓటమి తప్పలేదు. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలపై వ్యతిరేకతబీఆర్ఎస్ కొంపముంచినట్లు తెలుస్తోంది. సీఎంగా తెలంగాణ ప్రజలు కేసీఆర్ కు మంచి మార్కులే వేసినా.. దిగువ స్థాయిలో ఎమ్మెల్యేలతో పాటు పార్టీ క్యాడర్ చేసిన పనులే ఓటమికి కారణమని తేలింది. అయితే తెలంగాణతో పోల్చుకుంటే అంతకుమించిన స్థాయిలో ప్రభుత్వం పై వ్యతిరేకత ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుంటే జగన్కు ప్రమాదం తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏపీలో జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు.ప్రజలకు నేరుగా నగదు పంచుతున్నారు.వారి ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచుతున్నట్లు భావిస్తున్నారు. కానీ ఎటువంటి అభివృద్ధి లేదని, విధ్వంసకర పాలన కొనసాగుతోందని జగన్ సర్కార్ పై ఒక రకమైన విమర్శ ఉంది. ఆయన తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నట్లు తెలుతోంది. ఇటువంటి సమయంలో జాగ్రత్త తీసుకోకుంటే ఘోర పరాజయం తప్పదని కొన్ని రకాల నివేదికలు చెబుతున్నాయి. ఈ తరుణంలో జగన్ క్షేత్రస్థాయిలో సర్వేలు, నివేదికలు తెప్పించుకుంటున్నారు. అత్యంత ఘోరంగా పనితీరు ఉన్న ప్రజాప్రతినిధులను పక్కన పెట్టే యోచనలో ఉన్నారు.ఇకనుంచి జిల్లాల వారీగా ఎమ్మెల్యేలను పిలిచి కరాకండిగా తేల్చేయాలని జగన్ భావిస్తున్నారు. పనితీరు బాగాలేని ఎమ్మెల్యేలను పక్కన పెట్టాలని చూస్తున్నారు. పార్టీ అధికారంలోకి వస్తే మరోసారి అవకాశం కల్పిస్తామని.. నామినేటెడ్ పదవి ఇస్తామని వారిని ఒప్పిస్తున్నారు. అదే సమయంలో వెనుకబడిన ఎమ్మెల్యేల కు ప్రత్యామ్నాయంగా కొంతమంది నేతలను గుర్తిస్తున్నారు. వారికే టికెట్ కేటాయించేందుకుని ద్ధపడుతున్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**శుక్రవారం 08, డిసెంబరు 2023**

# గాజా మారణకాండ మరింత తీవ్రం - సొరంగాల్లో ఉప్పునీరు !

మానవాళి చరిత్రలో అత్యంత విషాదానికి దారితీసే విధంగా గాజాలో పరిస్థితి ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి రిచర్డ్ పీపర్‌కోన్ చెప్పాడు. పశ్చిమ గట్టు ప్రాంతంలో కూడా పాలస్తీనా పౌరుల మీద దాడులు కొనసాగుతున్నాయి. గాజాలో పౌరుల సామూహిక వధను ఆపాలని, ఐరాస సభ్యదేశాలు ఈ సంక్షోభంలో జోక్యం చేసుకోవాలని పాలస్తీనాలో మానవహక్కులపై ఐరాస ప్రత్యేక నివేదకురాలు ఫ్రాన్సెస్కా అల్బనీస్ కోరారు.. కేవలం హమాస్‌ను మాత్రమే కాదు మొత్తం గాజాను నాశనం చేయడం లక్ష్యమని అల్బనీస్ అన్నారు. ప్రస్తుత యుద్ధం ముగిసిన తరువాత గాజాను మిలిటరీ రహిత ప్రాంతంగా మారుస్తామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించాడు. పోరు ఎంతకాలం సాగినా కొనసాగించేందుకు తాము సన్నద్ధంగా ఉన్నట్లు హమాస్ సీనియర్ నేత ఒసామా హందన్ చెప్పాడు. గాజాలో మానవ సర్వనాశనం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, అంతర్జాతీయ చట్టాలను పాటించాలని, రెండు దేశాల ఏర్పాటు పరిష్కారానికి యత్నాలను తీవ్రతరం గావించాలని కతార్–సౌదీ సమన్వయ కమిటీ కోరింది. తమ వైమానిక దాడుల్లో అనేక మంది హమాస్ నేతలను హతమార్చినట్లు ఇజ్రాయిల్ చెప్పుకుంది..ఏడు రోజుల విరామంలో హమాస్ వద్ద ఉన్న వారిలో వంద మంది బందీలు, ఇజ్రాయిల్ జైళ్లల్లో అక్రమంగా నిర్బంధంలో ఉన్న పాలస్తీనా పౌరుల్లో 240 మంది విడుదల తరువాత పెద్ద ఎత్తున గాజా మీద ఇజ్రాయిల్ దాడులకు దిగింది. ఇంకా హమాస్ వద్ద 138 మంది బందీలు, వేలాది మంది పాలస్తీనా పౌరులు జైళ్లల్లో ఉన్నారు. బుధవారం ఉదయానికి అందిన సమాచారం మేరకు గత రెండు నెలల దాడుల్లో 16,248 మంది పాలస్తీనియన్లు మరణించారు. దాదాపు 50వేల మంది గాయపడ్డారు.మరికొన్ని వేల మంది శిధిలాల కింద మరణించి ఉంటారని భయపడుతున్నారు. దాడులను విరమించే వరకు చర్చల ప్రసక్తే లేదని హమాస్, దాడులను కొనసాగించి తీరుతామని ఇజ్రాయిల్ ప్రకటించాయి. ఇదిలా ఉండగా బందీల విడుదలకు ప్రధాని నెతన్యాహు ప్రయత్నించడం లేదని అనేక మంది తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇజ్రాయిల్ మారణకాండను కొనసాగించడంతో ప్రపంచ మంతటా తీవ్ర నిరసన వెల్లడవుతుండటంతో ఇజ్రాయిల్ ప్రభుత్వం, దానికి వంతపాడే బిబిసి వంటి మీడియా సంస్థలు, నిస్సిగ్గుగా మద్దతు ఇస్తున్న జో బైడెన్ వంటి వారు అరవై రోజుల తరువాత కొత్త పల్లవి అందుకున్నారు. గాజాలోని సొరంగాల్లో దాగి ఉన్నారని భావిస్తున్న హమాస్ సాయుధులను వెలుపలికి రప్పించేందుకు విష పూరిత వాయువులను పంపాలని గతంలో ఇజ్రాయిల్ ఆలోచించింది. ఇప్పుడు దాని బదులు మధ్యధరా సముద్రం నుంచి నీటిని తోడి సొరంగాల్లోకి పంపాలని చూస్తున్నది.దక్షిణ గాజాలో రెండు లక్షల మందికి పైగా జనాభా ఉన్న ఖాన్‌యూనిస్ పట్టణాన్ని సర్వనాశనం చేసేందుకు మంగళవారం నుండి ఇజ్రాయిల్ సేనలు విమానాలు, టాంకులతో దాడులు జరుపుతున్నాయి. అక్కడ ఎందరు ప్రాణాలు కోల్పోయిందీ ఇంకా వెల్లడి కాలేదు. పౌరులు పట్టణాన్ని ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మరింత దక్షిణంగా అంటే ఈజిప్టు సరిహద్దువైపు వెళ్లాలంటూ వెదజల్లిన కరపత్రాలలో పేర్కొన్నారు. తమ భూభాగంలోకి శరణార్ధులు రాకుండా ఈజిప్టు సరిహద్దులను మూసివేసింది. ఉత్తర గాజాతో పోలిస్తే దక్షిణ ప్రాంతంలో జన నష్టం జరగకుండా నిర్దిష్ట సమాచారంతో దాడులు జరుపుతున్నట్లు ప్రపంచాన్ని నమ్మించేందుకు ఇజ్రాయిల్ చూస్తున్నది. జనాన్ని అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు వెళ్లిపోవాలని తరుముతున్న ఇజ్రాయిల్ మిలిటరీ నుంచి అమాయకులైన పౌరులకు ఎక్కడా రక్షిత ప్రాంతమంటూ లేకుండా పోయింది. ఒకసారి ఖాళీ చేసిన ప్రాంతానికి తిరిగి అనుమతించటం లేదు. ఖాన్ యూనిస్ పట్టణం చుట్టూ ఆరుకిలోమీటర్ల పరిధిలో 150 ఇజ్రాయిలీ టాంకులు, సాయుధులతో కూడిన అనేక వాహనాలున్నట్లు ఉపగ్రహ చిత్రాలు చూపుతున్నాయి.యుద్ధ విమానాలు కూడా దాడులు జరుపుతున్నాయి. మరోసారి అక్టోబరు ఏడున హమాస్ జరిపిన మాదిరిదాడులు పునరావృతం కాకుండా చూసేందుకు ఆ సంస్థ మిలిటరీ మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసే దిశగా తాము దాడులు జరుపుతున్నట్లు ఇజ్రాయిల్ చెబుతున్నది.అన్ని రకాల మత, నైతిక, మానవతా విలువలను ఉల్లంఘిస్తున్న ఇజ్రాయిల్ ఆక్రమిత పాలస్తీనాలో మారణకాండ జరుపుతున్నదని ఏడు రోజుల దాడుల విరామం, బందీలు, ఖైదీల విడుదల చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన కతార్ పాలకుడు హమద్ అల్ తానీ దోహాలో జరిగిన అరబ్ నేతల సమావేశంలో విమర్శించాడు. ఆత్మరక్షణ పేరుతో ఇదంతా చేస్తున్నారని మారణకాండ నేరాన్ని ఆత్మరక్షణ అనుమతిస్తుందా అని ప్రశ్నించారు. కతార్‌లో హమాస్ రాజకీయ కార్యాలయంతో పాటు అనేక మంది నేతలు అక్కడే ఉంటున్నారు. ఇజ్రాయెల్ షిన్‌బెట్ భద్రతా సంస్థ అధిపతి రొనెన్ బార్ ఒక ఆడియో ప్రకటన చేస్తూ కతార్‌తో సహా హమాస్ నేతలు ఎక్కడ ఉన్నా వారిని అంతం చేస్తామని బెదిరించాడు. గాజా మీద రెండవ దశ పేరుతో పెద్ద ఎత్తున దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ సరిహద్దులో ఉన్న లెబనాన్ను కూడా కవ్విస్తున్నది. అక్కడ ఉన్న హిజబుల్లా సాయుధులపై జరిపిన దాడిలో లెబనాన్ మిలిటరీ పోస్టులో ఉన్న ఒక సైనికుడి ప్రాణాలు పోయినట్లు లెబనాన్ ప్రకటించింది. సరిహద్దు ఆవల నుంచి తమ మీద దాడి జరిగిందని, క్షిపణులు జనం లేని చోట పడినట్లు, తమ విమానాలు హిజబుల్లా మిలిటరీ కేంద్రాల మీద దాడులు చేసినట్లు ఇజ్రాయిల్ చెబుతున్నది.గాజాలో జరుపుతున్న నేరాలను ఇతర ప్రాంతాలకు విస్తరించవద్దని టర్కీ అధ్యక్షుడు ఎర్డొగన్ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు హితవు చెప్పాడు. అదే జరిగితే మొత్తం ప్రాంత భద్రతకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించాడు.హమస్ సాయుధుల జాడ కనుగొనడంలో విఫలమైన ఇజ్రాయిల్ తొలుత వారు తలదాచుకుంటున్నట్లు భావిస్తున్న సొరంగాల్లో విషవాయువులను నింపి వెలుపలికి వచ్చేట్లు చేయాలని చూసింది. తాజాగా వాటిని సముద్రపు నీటితో నింపాలని ఏర్పాట్లు చేస్తున్నది. ఈ దుష్ట ఆలోచన గురించి అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# ఈ విజయం తెలంగాణ ప్రజల తొలి విజయం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ప్రజలు ఉద్యమ స్ఫూర్తితో సాధించిన తొలి విజయమే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2023 డిసెంబర్ 7వ తేదీన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రెండేళ్ళుగా విరామం ఎరుగక తిట్లు, అవమానాలు ఎదుర్కొంటూ, రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌ను నిద్రలేపి విజయపథంలోకి నడిపించిన పోరాట యోధుడు రేవంత్ రెడ్డి. బిఆర్ఎస్‌లో కేసిఆర్, కేటిఆర్, హరీష్‌రావు, కవిత వంటి ఉద్దండులు అధికార దండం చేతిలో ఉన్నవాళ్ళు నలుగురు నాలుగువైపులా దాడి చేస్తుంటే అభిమన్యుడిలా ఒకే ఒక్కడు పోరాడి తెలంగాణ ప్రజల, నిరుద్యోగుల, ఉద్యోగుల, విభిన్న వర్గాల ఆశలను సాకారం చేసిన రేవంత్ రెడ్డికి అభినందనలు.

ప్రజలు చాలా కాలం నుంచి బిఆర్ఎస్‌ను పక్కన పెట్టాలనుకున్నారు. సచివాలయానికి రాకుండా ప్రజలు, ప్రజాప్రతినిధులు కలవడానికి అవకాశం లేకుండా ప్రగతిభవన్, ఫాం హౌజ్‌కు పరిమితమైనప్పటి నుండి ప్రజలు దించేయాలనుకున్నారు. దించడానికి ఒక యోధుడు కావాలి. రేవంత్ రెడ్డి అలా అందివచ్చిన యోధుడు. ఉదాత్తమైన ఉన్నత లక్ష్యాలు కలిగి జీవితంలో ముఖ్యమంత్రిని కావాలని 20 యేళ్ళ వయస్సునాడే లక్ష్యం నిర్ణయించుకున్న రేవంత్ రెడ్డి ఎంత ఓపికతో అన్ని విమర్శలను, సీనియర్ల అడ్డంకులను అభిమానంగా మార్చుకొని ఎదిగారు.

రేవంత్ రెడ్డి ఎదిగిన క్రమం నేటి రాజకీయాల్లో ఎదగదల్చుకున్న వారికి స్ఫూర్తి. రేవంత్ రెడ్డి జడ్పీటీసీగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఇండిపెండెంట్‌గా పోటీ చేసి యంఎల్సీగా ఎన్నికయ్యారు. టిడిపి, కాంగ్రెస్ ఎమ్మెల్యేగా, యంపీగా ఎన్నికయ్యారు. రేవంత్ రెడ్డి మంత్రి కాకుండా డైరెక్ట్‌గా ముఖ్యమంత్రి అయి అరుదైన రికార్డు సృష్టించారు.

కులం ఒక్కటే అయినా, గా గాలికి తిరిగే పిలగాడికి నా బిడ్డను యిస్తానా అని నిరాకరిస్తే, రుక్మిణిని శ్రీకృష్ణుడు తీసుకొనిపోయి పెళ్ళి చేసుకున్నట్టుగా పెళ్ళి చేసుకున్న ధీరుడు, వ్యక్తిగత జీవితంలో ప్రేమికుడు రేవంత్ రెడ్డి. మాజీ కేంద్ర మంత్రి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా సుప్రసిద్ధుడైన మేధావి జైపాల్ రెడ్డిగారి సోదరుని కూతురును పెళ్లి చేసుకున్నాడని ఇటీవలి దాకా జనానికి తెలియదు. ఆ రక్త సంబంధాన్ని ఉపయోగించుకొని రేవంత్ రెడ్డి రాజకీయాల్లో ముందుకు రాలేదు. ఈ విషయం కేటిఆర్, కవిత, హరీష్‌రావు వంటి వారు, బీసీలు గుర్తుంచుకోవాలి. ప్రతి నిమిషం



కేసిఆర్‌తో గల రక్త సంబంధాన్ని గుర్తుచేసి బ్రాండ్ ఇమేజ్ నీడ కింద ఎదిగినవారు వీళ్ళు. కానీ రేవంత్ రెడ్డి అలా కాదు. రెడ్డి కుల సంఘం మీటింగులో ఏం మాట్లాడాడో బీసీలు దాన్ని చిలువలు, పలువలుగా చెప్పుకుంటూ వచ్చారు. అది నిజమే కావచ్చు. ఏ కుల సంఘం మీటింగులోనైనా ఆ కులం వాళ్ళు మనమంతా ఒకటి కావాలి. అధికారంలోకి రావాలి అని చెప్పకుండా ఉన్న కుల సంఘం ఏదైనా ఉందా? కుల సంఘాల సభలు అట్లాగే సాగుతాయి.

జలగం వెంగళరావు జీవితం సర్పంచ్‌తో ప్రారంభమైంది. అంచలంచెలుగా ఎదిగి అవకాశం వచ్చినప్పుడు ముఖ్యమంత్రి అయ్యాడు. అలాగే టంగుటూరి అంజయ్య ఆరు అణాల కూలిగా ప్రాచుర్యం పొంది క్రమక్రమంగా ఎదిగి ముఖ్యమంత్రి అయ్యాడు. ముఖ్యమంత్రి అయ్యాక చంద్రబాబు నాయుడు, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వంటి యువకులకు మంత్రి పదవులు ఇచ్చి భవిష్యత్తుకు బాట వేశారు. ఆయన ఎంతోమంది బీసీలను, ఎస్సీలను కూడా మంత్రులను చేశాడు. కానీ వాళ్ళు అక్కడే ఆగిపోయారు. ముఖ్యమంత్రి స్థాయికి ఎదగలేక పోయారు.

ప్రజాస్వామ్యంలో సంఘటిత శక్తి ప్రదర్శన, బల ప్రదర్శన చాలా ముఖ్యాంశం. అది రాజకీయ ప్రాతినిధ్యం లక్ష్యమై ఉండాలి. ఫాలో అప్ కార్యక్రమాలు తీసుకోవాలి. తుక్కుగూడలో రేవంత్ రెడ్డి కష్టపడి పెట్టిన కాంగ్రెస్ సభ గొప్ప సక్సెస్. ఇలా శక్తి ప్రదర్శన చేసినపుడే బీసీలకు 52 శాతం జనాభాకు కనీసం 35 శాతం సీట్లయినా, టికెట్లయినా ఆయా పార్టీలు యిస్తాయి. ఇండిపెండెంట్లుగా కూడా గెలువవచ్చు. రాజకీయాల్లో గెలవడానికి దీక్ష, పట్టుదల, సహనం, ఓపిక వ్యూహం అవసరం. ఒక ప్రాథమిక ఉపాధ్యాయుడు పరీక్షలు పాసై ప్రమోషన్లు కొడుతూ స్కూల్ అసిస్టెంట్‌గా, హెడ్మాస్టర్‌గా, లెక్చరర్, జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్‌గా, డిగ్రీ కాలేజి లెక్చరర్‌గా, డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్‌గా ఎదిగి రిటైరనట్టుగా రాజకీయాల్లో ఎదగాల్సి ఉంటుంది. ఇందుకు సుప్రసిద్ధ చరిత్రకారుడు జగిత్యాలకు చెందిన జైశెట్టి రమణయ్య ఉదాహరణ. క్లర్క్ క్రమ క్రమంగా పరీక్షలు పాసై యుడిసీగా, హెడ్ క్లర్క్, సూపరిండెంట్‌గా, డిప్యూటి తాహసిల్దార్‌గా, తాహసిల్దార్‌గా, ఆర్డీవోగా, డిఆర్‌గా, డైరెక్టర్‌గా ప్రమోషన్లు పొందినవారు ఎందరో ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి, మాజీ గవర్నర్ సుశీల్ కుమార్ షిండే పోలీసు ఉద్యోగం నుండి అంచలంచెలుగా ఎదిగారు. వారు ఎదిగిన క్రమాన్ని చూసి స్ఫూర్తి పొందాలి. ఉత్తేజితులు కావాలి. అందుకు వారి జీవిత చరిత్రను, వ్యక్తిత్వ నిర్మాణాన్ని అధ్యయనం చేయాలి. తనను తాను మలచుకోవాలి.

రెడ్లకు, వెలమలకు, వారి సామాజిక వర్గాలవారు ఆర్థికంగా, నైతికంగా చేయూతనిచ్చి గెలిపిస్తారు. రాజకీయంగా బీసీలు, ఎస్సీలు ఎదగాలి అని కోరేవాళ్ళు వారి ఎదుగుదలకు ఆర్థికంగా, నైతికంగా సహకరించాలి. నిరంతరం అభద్రతతో బతుకుతూ తన వెంట ఎప్పటికీ పదిమందిని తిప్పుకుంటూ ఆ ఖర్చులు పెట్టుకోవాల్సిన రాజకీయ రంగంలో ఉండేవారికి ఒక నెల జీతం ఇచ్చి నిలపాలి. అది సాధ్యమైనపుడు ఏ పార్టీ టికెట్ ఇవ్వకపోయినా బీసీలు 50 శాతం ప్రజలు సర్పంచ్‌లు మొదలుకొని ఎంపీపీలు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌లుగా, ఎమ్మెల్యేలు, ఎంపీలుగా గెలవడం సాధ్యమే!.

రచయితలైనా, రాజకీయ నాయకులైనా అవకాశాలు అందిపుచ్చుకోవాలి. అవకాశాలను సృష్టించుకోవాలి. తనను తాను నిరూపించుకోవాలి. రాజకీయాల్లో ఒడిదుడుకులు సహజం. గెలుపోటములు సహజం. ముంచేసే వరదలో మహా ప్రవాహంలో ఈది ఒడ్డుకు చేరడం, విజయం సాధించడ ఎలాగో తెలుసుకోవడానికి రేవంత్ రెడ్డి జీవితాన్ని అధ్యయనం చేయడం అవసరం.

**బి. ఎస్. రాములు**
**బీసీ కమిషన్ తొలి ఛైర్మన్,**
**తెలంగాణ రాష్ట్రం**
**8331 966 987**

# తుపాను పాఠాలు...

రాష్ట్ర ప్రజలను భయోత్పాతంలో ముంచెత్తిన మిచౌంగ్ తుపాను తీరం తాకి బలహీనపడినా మూడు రోజుల పాటు కోస్తా జిల్లాలతో పాటు, రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో తీవ్ర నష్టం కలిగించింది. ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంది. అయినప్పటికీ, కొందరు మృత్యువాత పడ్డట్లు వార్తలు వచ్చాయి. అయితే, బుధవారం నాటికి కూడా అధికారిక సమాచారంలో ఈ మరణాలు చోటుచేసుకోకపోవడం బాధాకరం. ప్రాణనష్టం అంతగా లేకపోవడం కొంత ఊరట కలిగిస్తున్నప్పటికీ, భారీగా జరిగిన పంట నష్టం, ఆస్తి నష్టం కలిచివేస్తున్నాయి. కోతకొచ్చి పంట నీట మునిగిన దృశ్యాలు కోస్తా జిల్లాలో ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి.బాపట్ల వద్ద మంగళవారం తీరం దాటే క్రమంలో గంటకు 100 నుండి 120 కి.మీ వేగంతో వీచిన ప్రచండ గాలులతో అనేక చోట్ల చెట్లు, విద్యుత్ స్థంబాలు నేలకూలాయి. గ్రామాలు అంధకారంలో చిక్కుకున్నాయి. భారీ వర్షాలతో అసలే అంతంతమాత్రంగా ఉన్న రోడ్లు మరింతగా దెబ్బతిన్నాయి. ఈ లెక్కలన్నీ తేలితే కానీ, వాస్తవంగా జరిగిన నష్టం ఎంతన్నది స్పష్టం కాదు.లక్షలాది ఎకరాల వరిపంట నీట మునిగింది. కొన్ని చోట్ల కోసి పొలాల్లో వేసిన ఓదేలు నీళ్లలో తేలుతూ కనపడుతున్నాయి. కళ్లాల్లో పోసిన ధాన్యం కూడా తడిసిముద్దయింది. తుపాన్ తీరం దాటిన బాపట్ల జిల్లాలోనే దాదాపు 2 లక్షల ఎకరాల దాకా వరిపంట నీటమునిగినట్టు ప్రాథమిక సమాచారం. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో కూడా కొంచెం అటుఇటుగా ఆ స్థాయిలోనే నష్టం జరిగినట్టు చెబుతున్నారు. నెల్లూరు,తిరుపతి జిల్లాలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లో కూడా కూడా వరిపంట నీట మునిగింది. వేల రూపాయల పెట్టబడితో పాటు, ఆరుగాలం పడ్డ కష్టం నీళ్ల పాలు కావడం రైతాంగం గుండెలు బాదుకుంటోంది. మిర్చి, పొగాకు, వేరుశనగ, పసుపు తదితర పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఈ ఏడాది సీజన్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో నానా కష్టాలు పడి పంటలు సాగు చేసిన



రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. బొప్పాయి, అరటి వంటి పండ్ల తోటలు సాగుచేసిన వారి దుస్థితి కూడా ఇంతే!కొన్ని చోట్ల సహాయశిబిరాల్లో భోజన ఏర్పాట్లు కూడా లేవంటూ వార్తలు రావడం బాధాకరం. భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలి. ప్రకృతి విపత్తు కారణంగా సర్వస్వాన్ని కోల్పోయిన బాధితులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం అండగా నిలవాలి. నష్టాలకు సంబంధించిన ఎన్యూమరేషన్ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి. ఈ లోగా బాధితులకు తక్షణ సాయం అందించాలి. రైతుల వద్ద ధాన్యం ఏ స్థితిలో ఉన్నా భేషరతుగా కొనుగోలు చేయాలి. తేమశాతం ఎక్కువగా ఉందనో, ఇతర నాణ్యత ప్రమాణాల పేరు చెప్పో మీనమేషాలు లెక్కించకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలి. లెక్కలు తేలిన తరువాత పూర్తిస్థాయి పరిహారం అందచేయాలి. హుదూద్ తుపాన్ సందర్భంగా ప్రకటించిన సాయం కూడాకూడా అరకొరగానే అందిందంటే రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇప్పటికైనా కేంద్రం ఈ వైఖరి వీడాలి. లేని పక్షంలో ప్రతిపక్షాలను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడాలి.మన రాష్ట్రానికి తుపాన్లు కొత్త కాదు. ప్రతి సంవత్సరం దాదాపుగా ఈ విపత్తుల బారిన పడుతూనే ఉంటాం. రాష్ట్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 1970 నుండి ఇప్పటి వరకు దాదాపు 60కి పైగా తుపాన్లు రాష్ట్రంపై ప్రభావం చూపాయి. వీటిలో తీవ్ర, అతితీవ్ర తుపాన్లు 35కు పైనే ఉన్నాయి. ఏడు తీవ్ర, అతి తీవ్ర తుపాన్లు రాష్ట్రంలోనే తీరం దాటాయి. తీర ప్రాంత జిల్లాల్లో దాదాపుగా 3. 50కోట్ల జనాభా రాష్ట్రంలో నివసిస్తున్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో రానున్న సంవత్సరాల్లో ప్రకృతి వైపరీత్యాల ముప్పు మరింతగా పెరగనుంది.

కోస్తా జిల్లాలో ముఖ్యంగా కృష్ణా, గోదావరి డెల్టాలో తొందరగా ఖరీఫ్ వరినాట్లు వేసేలా నీటియాజమాన్య చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత. ఇందులో రాజకీయ ప్రయోజనాలు, లేదా వ్యక్తిగత ప్రతిష్టలకు పోవడం గాకుండా రైతు ప్రయాజనాలను పరమావధిగా ప్రభుత్వం భావించాలి. తాత్కాలిక చర్యలతో పాటు, మడ అడవులను కాపాడటం, పెంచడం వంటి దీర్ఘకాల చర్యలు తీసుకోవాలి. ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ శాఖను పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలి.

## మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మనోహర్ రాజు జన్మదిన వేడుకలు





ఇబ్రహింపట్నం డిసెంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహింపట్నం వినోభా నగర్ లోని మాతా పితరుల సేవాసదనం లో. ఈ సందర్భంగా మనోహర్ రాజు ఆశ్రమానికి 25000/- రూపాయలు విరాళం, వృద్దులకు దుప్పట్లు ఆశ్రమం లో పనిచేసేవారికి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం లయన్సక్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఇందూరి శ్రీనివాస్ సెక్రటరీ లయన్ కెవి.రమేష్ రాజు గజమాల పగిడీ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లయన్ ఇన్నా రెడ్డి, లయన్ కృష్ణ ప్రసాద్, లయన్ శ్యామ్ ప్రసాద్ సాదు,లయన్ శ్యామ్ రావు ( జెడ్. సి), లయన్ కళ్లెం కృష్ణ రెడ్డి, లయన్ మంద సురేష్ కుమార్ ఇబ్రహీంపట్నం లయన్ మెంబర్లు లయన్ మహేష్ గౌడ్, లయన్ నెల్లి అశోక్ కుమార్, లయన్ పి. వినోద్ కుమార్ లయన్ మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి



మధిర డిసెంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి వైరా మండలంశ్రీ దత్త సాయి కల్యాణమండపం- వైరాలి నందు సిపిఐ మడుపల్లి శాఖ సహాయకార్యదర్శి జల్లా భ్రమ్మం లక్ష్మి కుమార్తె సునీత, రవికుమార్ ల వివాహమహోత్సవం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన లిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిలి, మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు చెరుకూరి వెంకటేశ్వరరావు, సిపిఐ మధిర మండల కార్యవర్గ సభ్యులు మంగళగిరి రామానుజం, సిరివేరు శ్రీను, అన్నవరపు సత్యనారాయణ, రంగు నాగకృష్ణ, పంగా శేషగిరి,జల్లా శ్రీను. పాల్గొన్నారు

# కలకలం రేపుతున్న శర్మిష్ట బుక్...



ప్రణబ్ ముఖర్జీ జీవితంపై ఆయన కూతురు శర్మిష్ఠ రాసిన పుస్తకం జాతీయ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. తాను ప్రధాని కాకుండా సోనియాగాంధీ అడ్డుపడ్డినట్లు ప్రణబ్ ముఖర్జీ తనతో చెప్పారని షర్మిష్ఠ ఈ పుస్తకంలో రాశారు. పదవినే ఆశించనపుడు, అసంతృప్తే ఉండదని తన తండ్రి చెప్పినట్లు షర్మిష్ట రాశారు.. అలాగే రాహుల్‌గాంధీ రాజకీయంగా పరిణతి చెందలేదనీ, ఆయన పార్లమెంటుకు రెగ్యులర్‌గా రాకపోవడంపై తన తండ్రికి నచ్చకపోయేదన్నారు. దివంగత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, తన తండ్రికి గురించిన విషయాలతో ఆయన కూతురు శర్మిష్ట ముఖర్జీ పుస్తకం రాశారు. ప్రణబ్ డైరీ, ఆయన తనతో చెప్పిన విషయాల ఆధారంగా శర్మిష్ట ముఖర్జీ 'ఇన్ ప్రణబ్, మై ఫాదర్: ఏ డాటర్ రివెంబర్స్' బుక్‌లో కీలక విషయాలు వెల్లడించారు. ఈ పుస్తకంలోని విషయాలు ప్రస్తుతం సంచలనంగా మారుతోంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గురించి తన తండ్రికి ఉన్న అభిప్రాయాలను పంచుకున్నారు. రాహుల్ గాంధీకి నెహ్రూ-గాంధీ అహంకారం వచ్చినప్పటికీ, వారి రాజకీయ చతురత రాలేదని పేర్కొన్నట్లు ప్రణబ్ కూతురు వెల్లడించారు. ఆయనకు రాజకీయ పరిపక్వత లేదని డైరీలో రాసుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ గురించి శర్మిష్ట ముఖర్జీ సంచలన విషయాలు వెల్లడించారు. ప్రణబ్ ముఖర్జీకి, మోడీకి ఉన్న సంబంధాల గురించి వెల్లడించారు. ప్రధాని మోడీతో, ప్రణబ్ ముఖర్జీకి విచిత్రమైన సంబంధం ఉందని, మోడీ ఎప్పుడూ ప్రణబ్ ముఖర్జీ కాళ్లకు నిజాయితీతో నమస్కరించేవారని చెప్పారు. ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంలో తన విధులు, బాధ్యతల గురించి స్పష్టంగా ఉండేవారని, మోడీ, తన తండ్రి వేర్వేరు సిద్ధాంతాలకు చెందిన వారైనప్పటికీ, పాలనలో తాను జోక్యం చేసుకోనని చెప్పినట్లు ఆమె వెల్లడించారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి కాకముందు నుంచి వీరిద్దరి మధ్య సంబంధం ఉండేదని ఆమె తెలిపారు. ప్రధాని మోడీ అప్పుడు ఒక సాధారణ పార్టీ కార్యకర్తగా వివిధ కార్యకలాపాల కోసం ఢిల్లీకి వచ్చేవాడినని, ఉదయం ప్రణబ్ ముఖర్జీ మార్నింగ్ వాక్ వెళ్లే సమయంలో కలిసేవాడినని, తాను ఎల్లప్పుడు ప్రణమ్ పాదాలకు నమస్కరించేవాడిని" అని ప్రధాని మోడీ చెప్పారని శర్మిష్ట అన్నారు. ప్రణబ్ డైరీలో ఇది ఓ ఆసక్తికరమైన విషయమని అనుకున్నానని చెప్పారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ ఉన్న సమయంలో రాష్ట్రపతిని కలిసేందుకు వచ్చినప్పుడు ప్రణబ్ ముఖర్జీ కీలక విషయాన్ని వెల్లడించారు. 'అతను కాంగ్రెస్ ప్రభుత్వం, దాని విధానాలపై తీవ్ర విమర్శకుడు, కానీ వ్యక్తిగతంగా ఎప్పుడూ నా పాదాలను తాకుతాడు, ఇది తనకు ఆనందాన్ని ఇస్తుంది, ఎందుకో నాకు అర్థం కాదు' అని ప్రణబ్ ముఖర్జీ రాశారని శర్మిష్ట చెప్పారు. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి సంబంధాలు కేవలం వ్యక్తిగత సంబంధంపై నిర్మించబడలేదని, రాష్ట్రపతిగా ఎన్నికైన ప్రభుత్వంలో జోక్యం చేసుకోకుండా ఉండాల్సిన బాధ్యత కూడా తనపై ఉందని ప్రణబ్ విశ్వసించారని ఆయన కూతురు తెలిపారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చారని, మీ పాలనలో జోక్యం చేసుకోనని, కానీ ఏదైనా రాజ్యాంగపరమైన విషయంలో సాయం కావాలంటే నేను ఉంటానని ప్రణబ్ చెప్పినట్లు మోడీ తనతో వెల్లడించారని శర్మిష్ట తెలిపారు.

2009 సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తాను సంకీర్ణ ప్రభుత్వానికి అనుకూలం కాదని చెప్పిన ఘటనను తన తండ్రి డైరీలో పేర్కొన్నారని ఆమె వెల్లడించారు. 2004-2014 వరకు ప్రణబ్, రాహుల్ గాంధీల మధ్య పెద్దగా కలుసుకోలేదని వెల్లడించారు. "రాహుల్ చాలా మర్యాదగా ప్రవర్తిస్తారు, అనేక ప్రశ్నలు అడుగుతారు, కానీ రాజకీయాల్లో ఆయన పరిణతి సాధించలేదు, 2013 జూలైలో ఓసారి మా ఇంటికి వస్తే ముందుగా కేబినెట్‌లో చేరి అనుభవం తెచ్చుకోవాలని చెప్పానని, అయితే ఆయన నా సలహాను వినిపించుకోలేదు." అని ప్రణబ్ డైరీలో రాసుకున్నారు. రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు గురించి ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ వంటి దోషులను కాపాడేందుకు 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ని కాంగ్రెస్ అధినేతగా ఉన్న రాహుల్ గాంధీ చింపేసి చెత్తబుట్టలో పడేసిన తీరుపై ప్రణబ్ ముఖర్జీ కలత చెందినట్లు శర్మిష్ట ముఖర్జీ అన్నారు. రాహుల్ గాంధీ రాజకీయంగా పరిపక్వతతో లేరని తన తండ్రి చెప్పినట్లు వెల్లడించారు. అతను అవగాహన లేకుండా ఉన్నారని ప్రణబ్ భావించారని ఆమె తెలిపారు. గాంధీ-నెహ్రూల అహంకారమంతా రాహుల్ గాంధీకి వచ్చింది, కానీ వారి రాజకీయ చతురతే ఆయనకు అబ్బలేదని డైరీలో రాసుకున్నారని పుస్తకంలో పేర్కొన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరపరాజయం తర్వాత రాహుల్ గాంధీ తరుచుగా పార్లమెంట్‌కి గైర్హాజరు కావడం పట్ల ప్రణబ్ ముఖర్జీ అసంతృప్తితో ఉండేవారని శర్మిష్ట తెలిపారు. సోనియాగాంధీని ప్రధాని చేయాలనే ఆశలు తనకు లేవని ప్రణబ్ ఓ జర్నలిస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారని ఆమె చెప్పారు. 2004లో సోనియాగాంధీ ప్రధాని పీఠం వద్దన్న తర్వాత తన తండ్రి ప్రణబ్‌తో పాటు మన్మోహన్ సింగ్ పేర్లు వినిపించాయని, ప్రధాని మంత్రి పదవి వద్దని, మన్మోహన్ సింగ్ ప్రధాని అవుతారని తనకు చెప్పినట్లు తన తండ్రి చెప్పినట్లు శర్మిష్ట తెలిపారు.

## అయోధ్యకు సచిన్, కోహ్లీ

లక్నో, డిసెంబర్ 7, : అయోధ్య రాం మందిర్ ప్రతిష్ఠాపన కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రాణ్ ప్రతిష్ఠా వేడుకకు దేశంలోని అన్ని సంప్రదాయాలకు చెందిన వారిని ఆహ్వానిస్తున్నారు. ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సాధువులు, రామభక్తులు హాజరవుతారు. అటు ప్రముఖులను కూడా పిలవనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రధాని మోదీకి ఇన్‌విటేషన్ వెళ్లగా తాజాగా పలువురు సెలబ్రిటీలకు సైతం ఆహ్వానం పంపారు. జనవరి 22, 2024న అయోధ్యలో జరిగే రామ మందిర ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా భారత క్రికెట్ దిగ్గజాలైన విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్‌లకు ఆహ్వానం అందినట్లు సమాచారం. ఈ ఇద్దరూ ఆహ్వానాన్ని అంగీకరించి ఈవెంట్‌కు హాజరైతే, క్రికెట్ చరిత్రలో అత్యధిక సెంచరీలు సాధించిన టాప్ ఇద్దరు బ్యాట్స్‌మెన్లు ఒకే మతపరమైన కార్యక్రమంలో కనిపిస్తారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి.రామ మందిర ప్రతిష్ఠాపన వేడుకకు 8వేల మంది ప్రముఖులకు ఆహ్వానాలు పంపనున్నారు. లిస్ట్‌లో అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్, ముఖేష్ అంబానీ, రతన్ టాటా లాంటి ప్రముఖులు ఉన్నారు. ఇక రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఈ ఈవెంట్‌కు వచ్చే అవకాశాలు ఉన్నాయి. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్రం ఈ మేరకు అన్నీ ఏర్పాట్లు చేస్తోందిఅయోధ్య భారతదేశంలోని అతి పురాతన నగరాల్లో ఒకటి. అయోధ్య నగరం చారిత్రాత్మకమైన పవిత్రాలయం ఉన్న ఒక గొప్ప పుణ్యక్షేత్రం. ప్రతి హిందువు తప్పక చూడాలని కోరుకునే ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఆయోధ్య ఒకటి. శ్రీరాముడు ఆ అయోధ్యపురిలోనే జన్మించినట్లు చరిత్ర చెబుతోంది. విష్ణువు శ్రీరాముడిగా అవతరించిన ప్రదేశమే ఈ అయోధ్య నగరం. అయోధ్యను సాకేతపురం అని కూడా పిలుస్తుంటారు. రామాయణ మహాకావ్య ఆవిష్కరణకు మూలమే ఈ అయోధ్య నగరం. అయోధ్య నగరం ఉత్తరప్రదేశ్ లోని ఒక పట్టణం. ఫైజాబాద్ జిల్లా ఫైజాబాద్ ను ఆనుకుని..సముద్ర మట్టానికి 305 అడుగుల ఎత్తులో ఉంది. ఒకప్పటి కాలంలో అయోధ్య పట్టణం కోసలరాజ్యానికి రాజధానిగా ఉంది. అయోధ్య శ్రీరాముని చరిత్రలో చాలా ప్రాముఖ్యమున్న నగరం.

## పీఓకే మనదే..

న్యూఢిల్లీ డిసెంబర్ 7 :జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లుపై లోక్‌సభలో జోరుగా చర్చ జరిగింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్రం, లోక్‌సభలో జమ్ముకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ, రిజర్వేషన్ బిల్లుల్ని ప్రవేశపెట్టింది. బిల్లు ప్రకారం కశ్మీర్‌లో 47, జమ్మూలో 43 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. పీఓకేలో 24 సీట్లను కేంద్ర ప్రభుత్వం రిజర్వ్ చేసింది. గతం కంటే కశ్మీర్‌లో అదనంగా ఒకటి, జమ్మూలో ఏడు సీట్లను పెంచింది. కొత్త కోటా ప్రకారం పండిట్లకు 2 అసెంబ్లీ స్థానాలు కేటాయించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ కూడా మనదేనని లోక్‌సభలో అమిత్‌షా తెలిపారు. చర్చ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ బిల్లు లక్ష్యాలపై అందరూ ఏకీభవిస్తున్నారని అన్నారు. ప్రజలకు న్యాయం చేసేందుకే ఈ బిల్లు అని అన్నారు. తాను తీసుకొచ్చిన బిల్లు 70 ఏళ్లుగా అన్యాయానికి గురైన, అవమానించిన, పట్టించుకోని వారికి న్యాయం చేసే బిల్లు అంటూ వ్యాఖ్యానించారు. ఈ బిల్లు గత 70 ఏళ్లలో అన్యాయానికి గురైన వారిని ముందుకు తీసుకెళ్లే బిల్లు అంటూ కేంద్ర హోంమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ బిల్లు సొంత దేశంలో నిర్వాసితులైన వారికి గౌరవం, నాయకత్వం అందిస్తుందన్నారు. ఈ బిల్లును ఎవరూ వ్యతిరేకించనందుకు సంతోషంగా ఉందన్నారు. ఆరు గంటల పాటు చర్చ సాగిందిమాట్లాడుతూ.. నిర్వాసిత కశ్మీరీ పండిట్లకు రిజర్వేషన్లు ఇస్తే ఏమవుతుందని అడిగే వారు ఆలోచించాలన్నారు. కాశ్మీరీ పండిట్లకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారి గొంతు కశ్మీర్ అసెంబ్లీలో ప్రతిధ్వనిస్తుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఏం జరిగిందో అందరికీ తెలుసంటూ అమిత్ షా పేర్కొన్నారు. 2019 ఆగస్టు 5-6 తేదీలలో, సంవత్సరాల తరబడి వినిపించని వారి గొంతులను మోడీ జీ వినిపించారని.. నేడు వారు వారి హక్కులను పొందుతున్నారన్నారు. కాశ్మీరీలు నిర్వాసితులైనప్పుడు, వారు తమ దేశంలోనే శరణార్థులుగా మారవలసి వచ్చిందని తెలిపారు. నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన నరేంద్ర మోదీ దేశానికి నాయకుడని.. వెనుకబడిన వర్గాల బాధలు, పేదల బాధలు కూడా ఆయనకు తెలుసంటూ అమిత్ షా పేర్కొన్నారు. ఈ బిల్లు ద్వారా ఉగ్రవాదం వల్ల తీవ్ర విషాదాన్ని చవిచూసిన ప్రజలకు బలం చేకూరుతుంది. ఉగ్రవాదం కారణంగా 46,631 కుటుంబాలు, 15,7967 మంది తమ నగరాలను విడిచిపెట్టి ఇతర రాష్ట్రాల్లో నివసిస్తున్నారని షా చెప్పారు.పాకిస్తాన్‌తో మొదటి యుద్ధం తర్వాత, 31779 కుటుంబాలు ఖనీఐ నుంసీ నిరాశ్రయులయ్యాయి. 26319 కుటుంబాలు జమ్మూ, కాశ్మీర్‌లో స్థిరపడ్డాయి, 5460 కుటుంబాలు దేశవ్యాప్తంగా స్థిరపడ్డాయి.


























# కమలం... ఆచితూచి అడుగులు




కరీంనగర్, డిసెంబర్ 7, : కాంగ్రెస్ పార్టీ నాలుగు రాష్ట్రాల్లో ఓడిపోయి ఇబ్బందుల్లో ఉంది కాబట్టి? ఇదే విషయాన్ని క్షేత్రస్థాయిలో బిజెపి నాయకులు బలంగా చెప్పగలిగితే పార్లమెంట్ ఎన్నికల్లో గతం కంటే ఎక్కువ సీట్లు గెలుచుకునే అవకాశం ఉంది. సంస్థాగతంగా పార్టీని అభివృద్ధి చేస్తే ఇంకా మెరుగైన ఫలితాలు వచ్చేందుకు ఆస్కారం ఉంది. ఈసారి జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కమల వికాసం తథ్యమని అందరూ అనుకున్నారు. బిజెపి కచ్చితంగా అధికారంలోకి వస్తుందని అందరూ భావించారు. కానీ 8 సీట్లతోనే ఆ పార్టీ సరిపుచ్చుకోవాల్సి వచ్చింది. గోషా మహల్ మినహా సిట్టింగ్ కోల్పోవాల్సి వచ్చింది. ఈటల రాజేందర్, రఘునందన్ రావు, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, తల్లోజు ఆచారి వంటి వారు ఓడిపోవడం, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి సొంత నియోజకవర్గంలో అంబర్ పేట లో బిజెపి అభ్యర్థి పరాజయం పాలవడం వంటి ఘటనలు ఆ పార్టీని ఇప్పటికీ అంతర్మథనంలో కొట్టుమిట్టాడేలా చేస్తున్నాయి. గత ఏడాది ఎన్నికలతో పోల్చితే ఈసారి ఎక్కువగా సీట్లు, ఓట్లు సాధించినప్పటికీ.. బిజెపి అధికారంలోకి రావాలి అంటే అది సరిపోదు. బీసీ అజెండా తో ఈసారి ఎన్నికల ప్రచారంలోకి వెళ్లిన భారతీయ జనతా పార్టీకి ఆశించినంత మేర ఓటు బ్యాంకు బదిలీ కాలేదు. అది జరగాలంటే బీసీ ముఖ్యమంత్రి అంశం మీదనే భారతీయ జనతా పార్టీ తుది వరకు పని చేయాలి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసిన నేపథ్యంలో? భారతీయ జనతా పార్టీ బీసీ ముఖ్యమంత్రి విధానాన్ని అత్యంత పకడ్బందీగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలి. అవసరమైతే దీనిని ప్రధాన రాజకీయ అంశంగా తెరపైకి తీసుకురావాలి. ఇక ఎస్సీ ఉప వర్గీకరణ విధానాన్ని కూడా చిత్తశుద్ధితో ముందుకు తీసుకెళ్లాలి. ఇది దళిత సామాజిక వర్గం చిరకాల వాంఛ. ఇప్పటివరకు ఎన్నికైన ప్రభుత్వాలు దళితుల ఉప వర్గీకరణ సంబంధించి ఒక పకడ్బందీ నిర్ణయం అంటూ తీసుకోలేదు. మాదిగల విశ్వరూప సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దళితుల వర్గీకరణ పై నిర్ణయం వెలువరించడం.. మందకృష్ణ మాదిగ సమక్షంలో దానిని ప్రకటించడం ఒక గేమ్ చేంజర్ అని చెప్పుకోవచ్చు.. అయితే ఈ ఉప వర్గీకరణ విధానాన్ని దళితుల్లో క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్తే భారతీయ జనతా పార్టీకి మరింత ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది.. ఇవి మాత్రమే కాకుండా హిందూ ధర్మ పరిరక్షణ, విస్తృతి ఒక ప్రధాన అంశంగా బిజెపి ప్రకటించాల్సిన అవసరం ఉంది. హిందువుల పార్టీ అని చెప్పుకునే బిజెపి 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఈ విషయాన్ని విస్మరించడం కొంతమందిని ఇబ్బందికి గురి చేసింది. ఒకవేళ ఎన్నికల మేనిఫెస్టోలో బిజెపి కనుక ఈ విషయం మీద అత్యంత సీరియస్గా దృష్టి సారించి ఉండి ఉంటే ఫలితం మరో విధంగా ఉండేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఒక బలమైన రాజకీయ శక్తిగా భారత రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. గత పది సంవత్సరాలలో బలమైన నాయకత్వాన్ని ఏర్పరచుకుంది. క్షేత్రస్థాయి వరకు విస్తరించిన వ్యవస్థలతో అలరారుతోంది. అయితే ఇటువంటి బలాన్ని ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ పొందుపరచుకోవాలి. క్షేత్రస్థాయిలో మరింత బలంగా పార్టీని అభివృద్ధి చేసుకోవాలి. ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ అని తేడా లేకుండా బలపడాలి. గ్రేటర్ హైదరాబాద్ లో ఒక ప్రాంతం అని కాకుండా అన్ని ప్రాంతాల్లోనూ విస్తరించాలి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎక్కువ స్థానాలు సాధించింది. ఇక ఈ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గత పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానంలో బిజెపి విజయం సాధించింది. ప్రస్తుతం ఎన్నికల ప్రచారం చేసుకుంటే సికింద్రాబాద్ తో పాటు మల్కాజి గిరి స్థానంలోనూ బిజెపి గెలిచే అవకాశం ఉంది.. ఎందుకంటే ఈ స్థానాల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు విజయం సాధించారు. అయితే పార్లమెంట్ ఎన్నికల విషయానికి వచ్చేసరికి ఇక్కడి ఓటర్ల మనోగతం పూర్తిగా మారిపోతుంది. అందుకే ఈ స్థానాల్లో ఈసారి బిజెపి గెలిచే అవకాశం కనిపిస్తోంది.. ఇదే కాకుండా రాష్ట్రంలో ఉన్న మిగతా పార్లమెంటు స్థానాల్లో కూడా బిజెపి క్షేత్రస్థాయిలో బలాన్ని పెంచుకుంటే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికీ చాలా జిల్లాల్లో అధ్యక్షుల పని తీరు అంతంతమాత్రంగా ఉంది. వారిని తప్పించి ఉత్సాహంగా పనిచేసే వారికి అధ్యక్ష పదవి అప్పచెపితే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గణనీయమైన సీట్లు సాధించే అవకాశం ఉంది. అంతేకాదు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే అవకాశం కూడా ఉంటుంది.. ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి ఓడిపోయి నైరాశంలో ఉంది కాబట్టి.. అది జాతీయంగా అడుగులు వేసే అవకాశం అంతంత మాత్రమే కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ నాలుగు రాష్ట్రాల్లో ఓడిపోయి ఇబ్బందుల్లో ఉంది కాబట్టి? ఇదే విషయాన్ని క్షేత్రస్థాయిలో బిజెపి నాయకులు బలంగా చెప్పగలిగితే పార్లమెంట్ ఎన్నికల్లో గతం కంటే ఎక్కువ సీట్లు గెలుచుకునే అవకాశం ఉంది. సంస్థాగతంగా పార్టీని అభివృద్ధి చేస్తే ఇంకా మెరుగైన ఫలితాలు వచ్చేందుకు ఆస్కారం ఉంది

## 12మంది ఎంపీల రాజీనామా

న్యూఢిల్లీ, డిసెంబర్ 7,: భారతీయ జనతా పార్టీకి చెందిన 10 మంది ఎంపీలు తమ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 12 మంది బీజేపీ నేతలు విజయం సాధించారు. వీరిలో పది మంది బీజేపీ ఎంపీలు తమ లోక్ సభ సభ్యతానికి బుధవారం రాజీనామా చేశారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కాలు పెట్టేందుకు ఎంపీ పదవికి కాషాయ పార్టీ నేతలు రాజీనామా చేస్తున్నారు. అయితే రాజస్థాన్ ముఖ్యమంత్రి రేసులో ఉన్న బాబా బాలక్ నాథ్, రేణుకా సింగ్ ఇంకా రాజీనామా చేయకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. బీజేపీ చీఫ్ జేపీ నడ్డా నేతృత్వంలో ఎంపీల బృందం రాజీనామాలు సమర్పించేందుకు బుధవారం స్పీకర్‌ను కలిసింది. అనంతరం 10 మంది ఎంపీలు తమ లోక్ సభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. ఈ మేరకు లోక్ సభ స్పీకర్ కు విడివిడిగా లేఖలు అందజేశారు. స్పీకర్ ను కలిసిన వారిలో రాజస్థాన్ నుండి రాజీనామా సమర్పించిన ఎంపీలలో రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్, దియా కుమారి, కిరోడి లాల్ మీనా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి గోమతి సాయి, అరుణ్ సావో ఉన్నారు. మధ్య ప్రదేశ్ నుంచి నరేంద్ర తోమర్, ప్రహ్లాద్ పటేల్, రాకేష్ సింగ్, ఉదయ్ ప్రతాప్ సింగ్, రితీ పాఠక్ ఎంపీ పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ నుంచి ముగ్గురు బీజేపీ ఎంపీలు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయగా, ఒక్కరూ కూడా విజయం సాధించలేదని తెలిసిందే.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బోకే అందించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ మాజీ వైస్ ప్రెసిడెంట్ నవీన్ రంగారెడ్డి జిల్లా నాయకులు చేతల్ల సంజీవ, శ్రీనివాస్, అరుణ్ కుమార్, సతీష్ కుమార్, పాల్గొన్నారు.

## సెంటిమెంట్ ఫాలో కానీ ఇద్దరు నేతలు



హైదరాబాద్, డిసెంబర్ 7,: అంకెల్లో దేని ప్రత్యేకత దానిదే.. రాజకీయాల్లో అందుకే ఒకటి ప్లస్ ఒకటి.. ఎప్పుడూ పదకొండు కాదు అని చెబుతుంటారు. ఇక అంకెల్లో 6 నంబరుకు ఉన్న ప్రత్యేకత వేరే. దీనిని తిరగేస్తే 9 అవుతుంది. అంటే.. అత్యధికులు లక్కీ నంబరుగా భావించే సంఖ్య వస్తుంది. వాస్తవానికి ఇదంతా నమ్మకాల ఆధారపడి ఉంటుంది. కచ్చితంగా ఇదే నంబరు లక్కీ అని ఎవరికి ఎవరూ చెప్పలేరు. అయితే, కొంతమంది మాత్రం తమకు నచ్చిన, అచ్చొచ్చిన నంబరును లక్కీగా భావిస్తారు. మొన్నటి వరకు తెలంగాణ సీఎంగా ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు "6" లక్కీ నంబరు అనే సంగతి తెలిసిందే. ఆయన కాన్వాయ్ వాహనాలు సహా తెలంగాలోని జిల్లాల సంఖ్య కూడా "6" వచ్చేలా ఏర్పాటు చేసుకున్నారు. కానీ, అదే 6 ఇప్పుడు తిరగబడింది. "9" అయింది. ఈ నంబరు తెలంగాణకు కాబోయే సీఎం రేవంత్ రెడ్డికి లక్కీ నంబరు కావడమే ఇక్కడ విశేషం.రేవంత్ అదృష్ట సంఖ్య 9 అనే విషయం కొద్దిమందికి మాత్రమే తెలుసు. కేసీఆర్ వాహనాలన్నింటిపైనా 6 ఉంటే.. రేవంత్ వాహనాలపై 9 ప్రధానంగా ఉంటుంది. కానీ.. కేసీఆర్ అదృష్ట సంఖ్య ఈసారి ఆయనకు కలిసిరాలేదు. రేవంత్ కు మాత్రం బాగా కలిసొచ్చింది. వాస్తవానికి ఏ పని తలపెట్టినా, ఏ కార్యక్రమాన్నైనా 6 కలసివచ్చేలా చేసేవారు కేసీఆర్. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా దాన్ని పక్కనపెట్టి ముహూర్త బలం, తిథులు, నక్షత్రాలు, శుభ ఘడియలపైనే ఎక్కువగా ఆధారపడ్డారు. అయిగే, 9ని తన అదృష్ట సంఖ్యగా భావించే రేవంత్ కూడా.. ఈసారి తారాబలం ప్రకారమే ముందుకెళ్లారు. ఆయన యాదృచ్ఛికంగా.. కేసీఆర్ లక్కీ నంబర్ 6వ తేదీన (నవంబరు) నామినేషన్ వేశారు. తారాబలం ప్రకారం ఆ రోజు ఆయనకు 'క్షేమతార'. అటు కేసీఆర్ ఏమో.. తారాబలం ప్రకారం 9న గజ్వేల్, కామారెడ్డిలో నామినేషన్ వేశారు.కేసీఆర్ సెంటిమెంట్‌ను ఫాలో కాకుండా ఓటమి పాలయ్యారని ఇప్పుడు అందరూ అంటున్నారు. రేవంత్ మాత్రం కేసీఆర్ లక్కీ నంబరు 6న నామినేషన్ దాఖలు చేశారు. కేసీఆర్ ఏమో.. రేవంత్ లక్కీ నంబరు 9న నామినేషన్ వేశారు. ఫలితం మాత్రం భిన్నంగా వచ్చింది. దీంతో ఇద్దరూ సెంటిమెంటును ఫాలో కాలేదని చెబుతున్నారు. కాగా, సీఎంగా ఉన్నప్పుడ కేసీఆర్ కాన్వాయ్‌లో కూడా 6 అంకె వచ్చేలా చూసుకున్నారు. రేవంత్ సీఎం అవుతుండడంతో కాన్వాయ్ లో 9 నంబరు ఉండేలా మార్పులు చేశారు. వాస్తవానికి కేసీఆర్ లక్కీ నంబరు అయిన 6నే రేవంత్ సీఎంగా ప్రమాణం చేస్తారని మొదట కథనాలు వచ్చాయి. కానీ, కాంగ్రెస్ హైకమాండ్ ఆలస్యం చేయడంతో ఆగిపోయింది. ఒకవేళ 6 నే రేవంత్ ప్రమాణం చేసి ఉంటే అది కేసీఆర్ ను ఎగతాళి చేసిట్లే ఉండేది. చివరకు గురువారం.. అంటే ఈ నెల 7న రేవంత్ తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

# స్పీకర్ వద్దంటున్న సీనియర్లు



హైదరాబాద్, డిసెంబర్ 7,: తెలంగాణ సీఎం ఎవరనేది తేలిపోయింది.. మంత్రులు కూడా దాదాపు ఖరారయ్యారు. అయితే, మంత్రుల కంటే ముందు స్పీకర్ ఎవరు అనేది తేలాల్సి ఉంది. స్పీకర్ పదవి ఇస్తామన్నా ఎవరూ ముందుకు రావడం లేదట కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు. సీనియర్ నేతలంతా తమకు స్పీకర్ పదవి వద్దంటే వద్దు అని దూరం జరుగుతున్నారట. స్పీకర్‌గా పని చేస్తే మళ్లీ గెలవరనే ఒక విశ్వాసం రాజకీయ నేతల్లో గాఢంగా ఉంది. గతంలో స్పీకర్‌గా పని చేసిన వారంతా ఓడిపోయారే తప్ప.. ఎన్నడూ గెలిచిన దాఖలాలు లేవు. అయితే, పోచారం శ్రీనివాస్ రెడ్డి మాత్రం ఆ మూఢ నమ్మకాన్ని బ్రేక్ చేశారు. ఈ ఎన్నికల్లో ఆయన ఘన విజయం సాధించారు. ఏది ఏమైనా.. స్పీకర్‌గా చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. పోచారం గెలుపును ఉదాహరణగా చూపించినా.. మాకు వద్దే వద్దంటున్నారు నేతలు. స్పీకర్ పదవి ప్రచారంలో తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేరు బలంగా వినిపిస్తోంది. అయితే, శ్రీధర్ బాబు, రాజనర్సింహ తమకు స్పీకర్ వద్దంటే వద్దు అని కరాఖండిగా చెప్పేస్తున్నారు. అయితే, ఖమ్మం జిల్లాలో మంత్రి పదవులు దక్కి వారి లిస్ట్‌లో భట్టి విక్రమార్క, కూనంనేని సాంబశివరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉండటంతో.. తుమ్మల నాగేశ్వరరావుకే స్పీకర్ పదవి ఇస్తారని ప్రచారం జరుగుతుంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 64 స్థానాల్‌లో కాంగ్రెస్ గెలుపొంది.. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీని సాధించిన విషయం తెలిసిందే. తెలంగాణలో ముఖ్యమంత్రి ఎవరనే అంశాన్ని కాంగ్రెస్ అధిష్టానం తేల్చేసింది. మంత్రులు పేర్లను కూడా దాదాపు ఫైనల్ చేసింది. గురువారం నాడు సీఎం రేవంత్ రెడ్డితో పాటు.. మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే, స్పీకర్ పదవి విషయంలోనే తేడా వస్తోంది. ఈ పదవిని స్వీకరించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో.. ఏం చేయాలని ఆలోచనలో పడ్డారు కాంగ్రెస్ నేతలు. మరి చివరకు ఆ స్పీకర్ పదవి ఎవరిని వరిస్తుందో చూడాలిఆరు ఎమ్మెల్సీ పోస్టులు ఖాళీతెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పరాజయంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుంది. అయితే ప్రస్తుతం ఎమ్మెల్సీలుగా ఉన్న పాడి కౌశిక్ రెడ్డి, కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి అలాగే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ ఎన్నికల్లో గెలిచారు. అయితే వీళ్లు తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామ చేయనున్నారు. దీంతో రాష్ట్రంలో ఏకంగా నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. అంతేకాదు ప్రస్తుతం గవర్నర్ కోటాలో మరో రెండు స్థానాలు కూడా ఖాళీగా ఉన్నాయి. మొత్తం కలిపితే ఆరు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాల్సి ఉంటుంది. తెలంగాణ ముఖ్యమంత్రిగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ హైకమాండ్ ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఎల్బీ స్టేడియంలో రేవంత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎమ్మెల్సీగా రేవంత్ ఎవరికి అవకాశం ఇస్తారో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే. అయితే ఎమ్మెల్సీ రేసులో షబ్బీర్ అలీ, అద్దంకి దయాకర్‌తో పాటు మరికొందరి పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే సీపీఐ నేతలకు కూడా అవకాశం ఇస్తారనే చర్చ నడుస్తోంది.

## నూతన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన నేర్ధం భాస్కర్ గౌడ్






మేడిపల్లి, డిసెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్, సికింద్రాబాద్ నియోజకవర్గాల నుండి బీఆర్ఎస్ పార్టీ నూతన ఎమ్మెల్యేలుగా బండారి లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్ లు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు, బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ నూతన ఎమ్మెల్యేలైన బండారి లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్ లను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీ సంతోష్ కుమార్ జన్మదినం సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి నేర్ధం భాస్కర్ గౌడ్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్, పల్లె నర్సింగ్ రావు, సాజన్ శేఖర్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజలు నిర్వహించిన పివిఎం బ్రదర్స్



మేడ్చల్ జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి) : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్కారంలో పివీఎం బ్రదర్స్ రమేష్, జగన్నాథ్, శ్రీను గురు స్వాములు వారి గృహం వద్ద మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమం నిర్వహించడానికి హరిహరన్ గురుస్వామి, శబరిమల నుండి బ్రహ్మ శ్రీ కె.సంభు నంబోదరి స్వామి, ప్రముఖ గాయకుడు వీరమని రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వయంగా పాటలు పాడుతూ భక్తులను ఉత్సాహపరచగా వందల సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని భక్తి పరవశాలతో అయ్యప్ప పాటలు పాడుతూ దేవుడిని ఆరాధించారు. అలాగే పడి ముట్టించి పూజను భక్తి పర్వశాలతో అంగరంగ వైభవంగా మహోత్సవముగా నిర్వహించి ముగించారు. అనంతరం పూజలో పాల్గొన్న స్వాములకు అల్పాహారాలని అందించే సేవ చేసుకొని కార్యక్రమాన్ని ముగించారు.

# కత్తి మీద సామే... రేవంత్ ముందు పలు సవాళ్లు!



హైదరాబాద్, డిసెంబర్ 7, :తెలంగాణ మూడో అసెంబ్లీకి నాయకుడిగా రేవంత్ రెడ్డి ఎన్నికల్లో రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించబోతున్నారు. బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు హస్తిమశకాంతరం తేడా ఉంటంది. బీఆర్ఎస్ లో చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేదు. మంత్రులు కూడా నోరు మెదిపేందుకు అవకాశం లేదు. మాట్లాడమన్నప్పుడే మాట్లాడాలి . కేసీఆర్ కు హైకమాండ్ అంటూ ఎవరూ లేరు. ఆయనే హైకమాండ్. కానీ కాంగ్రెస్ తరపున ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతున్న రేవంత్ రెడ్డికి అటు మంత్రుల నుంచి ఇటు హైకమాండ్ నుంచి కూడా సూచనలు, సలహాలు వస్తాంటాయి. ముఖ్యంగా మంత్రుల విషయంలో రేవంత్ రెడ్డి ఎన్నో సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఎందుకంటే కేబినెట్ లో రేవంత్ కోరుకున్న వారే కాదు.. హైకమాండ్ చాయిస్ గా పదవులు పొందిన వారు ఉంటారు. వారికి రేవంత్ అత్యున్నత స్థాయిలో కూర్చోవడం ఇష్టం లేదు. అందుకే చికాకు పెట్టడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూ ఉంటారు. తెలంగాణ మంత్రి వర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్లు చోటు ఇవ్వాల్సిందే. ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహా అనేక మంది సీనియర్లు కేబినెట్ లో ఉండే అవకాశం ఉంది. ఇక్కడ కామన్ పాయింట్ ఏమిటంటే వీరు రేవంత్ రెడ్డిని సీఎంగా ప్రిఫర్ చేయలేదు. తమను తాము ప్రమోట్ చేస్తున్నరు. రేవంత్ రెడ్డి ఆరేళ్ల కిందటే కాంగ్రెస్ లోకి వచ్చారని తాము రాజకీయంగా పుట్టిందే కాంగ్రెస్ లో అని వారి వాదన.తమకే పదవి ఇవ్వాలని పట్టుబట్టారు కూడా. అయితే రాజకీయాల్లో సీనియర్లకే పదవులు ఇవ్వాలనేమీ లేదు.. సామర్థ్యాన్ని చూసి ఇస్తారు. సామర్థ్యం లేకుండా పదవి ఇచ్చినా చేసేదేమీ ఉండదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో గతంలో అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొన్నారు. ఘోర పరాజయం పాలయ్యారు. తర్వాత గెలిచిన ఎ ఎ ె ్మ ల ే ్య ల న ూ కాపాడుకోలేకపోయారు. అందుకే ఈ సారి హైకమాండ్ రేవంత్ లో డైనమిక్ లీడర్ ను చూసింది. ఆయనకే పీఠం అప్పగించింది. కానీ మంత్రి వర్గం మొత్తాన్ని మీ ఇష్టం అని ఫ్రీ హ్యాండ్ ఇచ్చే చాన్స్ లేదు. పార్టీని నమ్ముకున్న వారికి అవకాశం కల్పించాల్సిందేని స్పష్టం చేస్తుంది. ఆ లెక్క ప్రకారం.. రేవంత్ రెడ్డిని సీఎంగా వ్యతిరేకించే వాళ్లు అంతా కేబినెట్ లో ఉంటారు. రేవంత్ రెడ్డిని చికాకు పెట్టడమే వారి రాజకీయం అయ్యే చాన్స్ ఉంది. ఎందుకంటే రేవంత్ రెడ్డి విఫలమయ్యారని అనిపిస్తేనే వారికి చాన్స్ వస్తుంది. అందుకే వారి ప్రయత్నాలను రేవంత్ రెడ్డి అడ్డుకోవడం.. వారితో సమన్వయం చేసుకుని ముందుకు సాగడం సీఎంగా రేవంత్ రెడ్డికి మొదటి సవాల్ . రేవంత్ రెడ్డి విషయంలో హైకమాండ్ కు ఫిర్యాదు చేయడానికి సీనియర్ల వర్గం ఎప్పుడూ రెడీగా ఉంటుంది. ముఖ్యంగా ప్రభుత్వంపై ఏ విషయంలోనైనా విమర్శలు వస్తే... ఇతర పార్టీల కంటే ముందు తామే రేవంత్ రెడ్డి సరిగ్గా పాలన చేయలేకపోతున్నారని వారే హైకమాండ్ కు ఫిర్యాదు చేస్తారు. కాంగ్రెస్ లో ఉన్న ఈ సంస్కృతిపై రేవంత్ రెడ్డికి స్పష్టమైన అవగాహన ఉంది. రేవంత్ రెడ్డి న్యూ ఏజ్ పొలిటికల్ లీడర్. అన్ని పార్టీల సంస్కృతిలో ఇట్టే ఇమిడిపోతారు. ఆరేళ్ల కిందట కాంగ్రెస్ లో చేరినప్పుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్ గా ఉన్నారు. అప్పుడు ఆయన జై ఉత్తమ్ అని నినదించారు. ఇప్పటికీ ఆయన జై ఉత్తమ్ అనాల్సి వచ్చినా అంటారు. ఎలాంటి శషబిషలు పెట్టుకోరు. పీసీసీ చీఫ్ గా హైకమాండ్ ఎంపిక చేసిన సమయంలో కోమటిరెడ్డి బ్రదర్స్ ఎన్ని విమర్శలు చేసినా ఒక్క మాట కూడా ఎదురు కౌంటర్ ఇవ్వలేదు. వారు క్షమాపణలు అడిగితే చెప్పారు. రాజగోపాల్ రెడ్డి మళ్లీ పార్టీలోకి వస్తానంటే... చిన్న అభ్యంతరం వ్యక్తం చేయలేదు. అలాగే.. బహిరంగంగా ఏ సీనియర్ నేతనూ ఆయన వ్యతిరేకించలేదు. కానీ తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని.. ఆ సీనియర్లే.. రేవంత్ పై గుర్రుగా ఉన్నారు. ఆరోపణలు చేశారు. అయితే రేవంత్ రెడ్డి మాత్రం తనకు ఇచ్చిన బాధ్యతల్ని పక్కాగా నిర్వహించడానికి.. పార్టీని అధికారంలోకి తేవడానికి ఏం చేయాలో అన్నీ చేశారు. సీనియర్లకు గౌరవం ఇచ్చారు కానీ.. వారి ఈగోలను శాటిస్ పై చేయాలని ఎప్పుడూ అనుకులేదు. అది తన సమయం తినేస్తుందని.. లక్ష్యానికి అడ్డు పడుతుందని ఆయనకు బాగా తెలుసు. అందువల్లే సీనియర్లు అసంతృప్తికి గురయ్యారు. పీసీసీ అధ్యక్షుడిగానే తమను పూచిక పుల్లలాగా తీసేశారని.. ఇప్పుడు సీఎంను చేస్తే తమకు అసలు ప్రాధాన్యత ఉండదని వారి ఆవేదన. అందుకే తమ ప్రాధాన్యత నిలుపుకునేందుకైనా రేవంత్ ను చికాకు పెట్టడానికి .. ఫిర్యాదులు చేయడానికి రెడీగా ఉంటారు. ఇలాంటి రాజకీయాల్ని రేవంత్ రెడ్డి ఎదుర్కోవాల్సిఉంది. కాంగ్రెస్ పార్టీలో హైకమాండే ఫైనల్. అయితే పార్టీకి తిరుగులేదని నమ్మకాన్ని ఇక్కడి నాయకుడు కల్పిస్తే.. హైకమాండ్ ఆ నాయకుడు చెప్పినట్లే ఉంటుంది. ఇతర సీనియర్ల గురించి పట్టించుకోదు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విషయంలో అదే జరిగింది. అంతకు ముందు కాంగ్రెస్ నేతలు హైకమాండ్ చెప్పినట్లుగా వినేవారు. వైఎస్ కూడా అదే చేశారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత హైకమాండ్ వద్ద ఆయన బలం ఒక్క సారిగా పెంచుకున్నారు. ఎన్నికల్లో వరుస విజయాలు సాధించడంతో పాటు పార్టీ అభివృద్ధికి తన వంతు సాయం చే?శారు. గాంధీ కుటుంబంపై అమితమైన విధేయత చూపిస్తూ.. పట్టు నిలుపుకున్నారు. అదే సమయంలో సీనియర్ల ప్రాధాన్యం మెల్లగా తగ్గిస్తూ.. తన అనుచరులను పెంచుకున్నారు. అందుకే రెండో సారి ఎన్నికలకు వెళ్లే సమయంలో ... టిక్కెట్ల కసరత్తు మొత్తం తానే పూర్తి చేసి హైకమాండ్ తో ప్రకటింప చేసుకున్నారు. మంత్రి వర్గాన్ని సైతం తన ఇష్టం మేరకే ఏర్పాటు చేసుకున్నారు. దివాకర్ రెడ్డి సీనియర్లకూ రెండో మంత్రివర్గంలో చోటు కల్పించలేదు. కానీ ఒక్కరూ నోరు మెదిపే పరిస్థితి లేదు. ఓ రకంగా ఆయన తిరుగులేని నాయకుడు అయ్యారు. ఆ స్థాయిలో పట్టు సాధిస్తే రేవంత్ రెడ్డికి తిరుగు ఉండదు. అలా చేయాలంటే సీనియర్లను క్రమంగా నిర్వర్యం చేయాల్సి ఉంటుంది. అది అంత తేలిక కాదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్.. రేవంత్ ను తిరుగులేని నాయకుడు చేయాలని అనుకోదు.. కాంగ్రెస్ పార్టీకి ఆయన వల్ల మేలు జరుగుతుంది.. ఆయన కాంగ్రెస్ పార్టీ వల్ల మేలు పొందుతాడు అన్న కాన్సెప్ట్ వరకే ఆలోచిస్తుంది . అంతకు మించి ముందుకు సాగితే కట్ చేయాలనుకుంటుంది. సీనియర్లను ప్రోత్సహిస్తుంది. రేవంత్ రెడ్డికి కొన్ని లక్ష్యాలున్నాయి. అందకే ఆయన పోరాటం సీఎం పోస్టు వరకూ వచ్చింది. ఆ లక్ష్యం సీఎం పదవి కాదు. సీఎం పదవి ద్వారా వచ్చే అధికారంతో ఓ ప్రత్యేకత చూపించాలనుకుంటున్నారు. అది తనను రాజకీయంగా వేదింపులకు గురి చేసిన వారి రాజకీయ పతనాన్ని చూడటమా లేకపోతే.. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వారి బాగు కోసం శక్తివంచన లేకుండా చేయడమా అన్నది మనకు తెలియదు. రెండూ ఆయన లక్ష్యంగా పెట్టుకుని ఉండవచ్చు. ఇప్పటి వరకూ రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని చూస్తే.. అతి తక్కువ సమయంలోనే ఉన్నత స్థానానికి ఎదిగారు. ఎక్కడా ఆయనకు గాడ్ ఫాదర్లు లేరు. ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా.. ఎక్కడ తగ్గాలో అక్కడ తగ్గి..ఎలా పెరగాలో అలా పెరుగుతూ వస్తున్నారు. ఆయన ప్రయాణం సాలిడ్ గా సాగలేదు కానీ కనీ ఉలి దెబ్బలు తగిలితేనే రాయి శిల్పం అవుతుందన్నట్లుగా ఎన్నో దెబ్బలు తింటేనే ఆయన ఈ స్థాయికి వచ్చారు. తన లక్ష్యాన్ని అందుకునే వరకూ ఆయన తన రాజకీయ చాతుర్యాన్ని ప్రదర్శించే అవకాశం ఉంది. అయితే అది అంత తేలిక కాదనేది కాంగ్రెస్ మార్క్ రాజకీయాలు చెప్పే నిజం

## అసెంబ్లీలో అగ్రకులాలదే పెత్తనం..52శాతం ఎమ్మెల్యేలు వారే..!





హైదరాబాద్, డిసెంబర్ 7,: 119మంది ఎమ్మెల్యేలు ఉన్న తెలంగాణ అసెంబ్లీలోకి ఈ సారి 43మంది రెడ్డి కులానికి చెందిన వారే అడుగుపెట్టనున్నారు. 13 మంది వెలమలు, నలుగురు కమ్మలు, బ్రాహ్మణ, వైశ్య కులాల నుంచి ఒక్కొక్కరు అసెంబ్లీలో అడుగుపెడతారు. అటు బీసీల ఎమ్మెల్యేల సంఖ్య 19గా ఉంది.తెలంగాణ, ఏపీ రాజకీయాలను కులాలను వేరు చేసి చూడలేం. కులసమీకరణలు, లెక్కలు లేకుండా ఎన్నికలు జరగవు. ఎస్సీ, ఎస్టీలకు ఫిక్సడ్ సీట్లు ఉంటాయి.. మిగిలిన కులాల వారికి ఉండవు. ఎవరైనా ఓపెన్‌గా కంటెస్ట్ చేయవచ్చు. గెలవచ్చు.. అసెంబ్లీలోకి అడుగుపెట్టవచ్చు. ఇక ఎన్నికల్లో ఆ కులానికి ఇది చేస్తాం.. ఈ కులం కోసం ఇది చేస్తాం అని చెబుతు ఓట్లు అడుగుతారు అభ్యర్థులు. మహిళా కోటా కావాలని రోడ్లు ఎక్కుతారు కానీ అసలు టికెట్ కూడా ఇవ్వరు.. ఇక బీసీల కోసం కులగణన చేపడతామని చెబుతారు కానీ టికెట్లు ఇవ్వడంలో వారికి కూడా మొండిచెయ్యే. తెలంగాణ ఎన్నికలు ఫలితాల తర్వాత ఆసక్తికర లెక్కలు బయటకొచ్చాయి. తెలంగాణలో మొత్తం 119నియోజకవర్గాలున్నాయి. అందులో 31 రిజర్వెడ్ సీట్లు. అంటే ఎస్సీ, ఎస్టీ సీట్లు. ఈ సీట్లలో మిగిలినవారు పోటిచేసే ఛాన్స్ లేదు. మొత్తం 19సీట్లలో ఎస్సీలు, 12సీట్లలో ఎస్టీలు నిలబడతారు. ఇక మిగిలిన 88సీట్లు ఓపెన్ క్యాటగిరి. అంటే ఎవరైనా నిలపడొచ్చు. ఈ 88సీట్లలో ఈసారి 43 మంది రెడ్డిలు, 13 మంది వెలమలు, నలుగురు కమ్మలు, బ్రాహ్మణ, వైశ్యకులాల నుంచి ఒక్కొక్కరు అసెంబ్లీలో అడుగుపెడతారు. అంటే 119 మంది ఎన్నికైన ప్రతినిధులలో 52శాతం అగ్రకులాల వారే ఉన్నారు.ఇటీవలి కాలంలో ఎక్కువగా కులగణన గురించి దేశవ్యాప్తంగా తీవ్ర చర్చజరిగింది. ముఖ్యంగా బీసీల శాతం తేల్చేందుకు కులగణన చేపడతామని పలు పార్టీలు ప్రకటించాయి. బీసీల సంఖ్య ఎక్కువగా ఉన్న చోట్ల రిజర్వేషన్ శాతాన్ని పెంచుతామని చెప్పాయి. ఇక తెలంగాణలో గెలిస్తే 'బీసీ'నే సీఎంగా చేస్తామని బీజేపీ ప్రకటించింది కూడా. అయితే నిజానికి బీసీ ఎమ్మెల్యేల సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఈ సారి తెలంగాణ అసెంబ్లీలో అడుగుపెట్టేవారిలో 19 మంది బీసీ ఎమ్మెల్యేలు ఉన్నారు. అంటే 16శాతం మంది బీసీలన్నమాట. అటు బీసీ జనాభా 50శాతానికి పైగా ఉందని అంచనా. ఇక 1983 నుంచి తాజా అసెంబ్లీ ఎన్నికల వరకు రెడ్డిలు, వెలమలు, కమ్మలు వారి జనాభా తక్కువగా ఉన్నా అసెంబ్లీలో మెజారిటీ సీట్లలో వారే ఉంటున్నారు. 40 ఏళ్లుగా అధికారంలో ఉన్న పార్టీతో సంబంధం లేకుండా రెడ్డి ఎమ్మెల్యేలు సగటున 30 నుంచి 43, వెలమలు 8 నుంచి 13 మధ్య, కమ్మలు 3–8 మధ్య, బ్రాహ్మణులు 1 నుంచి 7 మధ్య ఉన్నారు.

## ఖుషి ఖుషీగా కొండారెడ్డి వాసులు

మహబూబ్ నగర్, డిసెంబర్ 7, :కొండారెడ్డి పల్లె ఖుషీ ఖుషీగా సంబురాలు చేసుకుంటోంది. మారుమూల గ్రామం నుంచి అంచెలంచెలుగా ఎదిగిన నేత ముఖ్యమంత్రి కావడం సంతోషంగా ఉందంటూ గ్రామస్తులంతా ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. కొండారెడ్డి పల్లెకు వెళ్లిన టీవీ9తో.. రేవంత్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఉప్పొంగిపోయారు. తెలంగాణ సీఎంగా కాంగ్రెస్ అధిష్ఠానం రేవంత్ రెడ్డిని అధికారికంగా ప్రకటించటంతో.. కొండారెడ్డిపల్లి గ్రామస్తులు పట్టరాని సంతోషాన్ని వ్యక్తం చేశారు. రంగులు చల్లుకుంటూ, స్వీట్లు పంచుకున్నారు. రేవంత్ అంటూ ప్రేమతో పిలిచుకునే కొండారెడ్డిపల్లి గ్రామస్థులు.. తమ పటేల్ సీఎం అయ్యాడంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఇంటి పెద్ద కొడుకు ప్రయోజకుడైతే ఎంత సంతోషం ఉంటుందో.. అంతకంటే ఎక్కువ ఆనందం ఉందని మురిసిపోయారు. రేవంత్ ఎప్పుడు ఊరికి వచ్చినా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తాడని గుర్తు చేసుకున్నారు.అత్త, మామ, బావ, అక్క అంటూ వరుసలు కలుపుతూ కలిసిపోతారని.. రేవంత్ ఊరికి వచ్చాడంటేనే పండుగలా ఉంటుందన్నారు. చిన్నా పెద్దా అంతా ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఢిల్లీకి రాజైనా.. తల్లికి కొడుకే అన్నట్టు ఆయన ఏ పదవిలో ఉన్న సొంతూరిని.. ఊరి ప్రజలను మాత్రం మర్చిపోరన్నారని అన్నారు గ్రామస్తులు.పాలమూరు జిల్లా నుంచి సీఎం అయిన రెండో లీడర్‌గా రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారు. గతంలో హైదరాబాద్ స్టేట్‌కు కల్వకుర్తి నుంచి బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా పని చేశారు. మళ్లీ దశాబ్దాల తర్వాత ఇప్పుడు పాలమూరు ప్రాంతం నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి తెలంగాణకు సీఎం అయ్యారు. రేవంత్ మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు కొండారెడ్డిపల్లె వాసులు.

## ఐటీ మంత్రిపై చర్చోపచర్చలు




హైదరాబాద్, డిసెంబర్ 7, : తెలంగాణ ఐటీ మినిస్టర్ ఎవరు అన్నదానిపై సోషల్ మీడియాలో కొంత కాలంగా చర్చ జరుగుతోంది. దీనికి కారణం కేటీఆర్ బెస్ట్ ఐటీ మినిస్టర్ అని బీఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో ట్రెండింగ్ చేయడవే. అయితే కేటీఆర్ మాత్రవే కాదని ఆయనకు మించిన బెస్ట్ ఐటీ మినిస్టర్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంటారని కాంగ్రెస్ మద్దతుదారులు సోషల్ మీడియాలో చర్చ పెడుతున్నారు. గెలిచిన ఎమ్మెల్యేల్లో వీరు అర్హులు అంటూ కొంత మంది పేర్లను తెరపైకి తెచ్చి వారి అర్హతలపై చర్చ పెడుతున్నారు. బెంగళూరు తర్వాత దేశంలోనే హైదరాబాద్ నగరం ఐటీలో అగ్రగామిగా ఉంది. తెలంగాణా ఏర్పడ్డాక రెండు పర్యాయాలు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉంటే, ఆ రెండుసార్లూ ఈ శాఖను కేటీఆరే చేపట్టారు. రాష్ట్రంలో ఐటీ రంగాన్ని బలోపేతం చేయడంలో ఆయన చెప్పుకోదగిన పాత్ర పోషించారు. కొత్త మంత్రివర్గంలో ఐటీ మంత్రి కోసం రెండు పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వారిలో మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత కుందూరు జానారెడ్డి తనయుడు జైవీర్ ఒకరైతే, ఎల్లారెడ్డినుంచి గెలిచిన మదన్ మోహన్ రావు మరొకరని సో,ల్ మీడియా ప్రచారం చేస్తోంది. కొత్తగా ఎన్నికైన యువకుల్లో ఐటీ మంత్రి పదవి చేపట్టేందుకు అన్ని అర్హతలూ ఉన్న ఎమ్మెల్?ల్లో మొదటి పేరు జయవీర్. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడైన జైవీర్.. న్యూయార్క్ యూనివర్శిటీలో బిజినెస్ ఇంజనీరింగ్ లో మాస్టర్స్ డిగ్రీ తీసుకున్నారు. ఐటీ రంగంపై పూర్తి అవగాహన ఉన్న జైవీర్ కు చురుకైన యువ నాయకుడిగా పేరుంది. చక్కటి వాగ్ధాటి కలిగిన నాయకుడు కూడా. ఆయన శాసనసభకు ఎన్నిక కావడం ఇదే మొదటిసారి. తాజా ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంనుంచి 56 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.ఇక ఐటీ మంత్రి పదవికి అన్ని అర్హతలూ ఉన్న మరొక యువ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. ఎల్లారెడ్డి నుంచి గెలిచి, తాజాగా అసెంబ్లీలోకి అడుగుపెట్టబోతున్న మదన్ మోహన్ కూడా విద్యాధికుడు. ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్శిటీనుంచి ఎమ్మెస్, వార్టన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి ఎంబీఏ పూర్తి చేసిన మదన్ మోహన్, ప్రస్తుతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఐటీ సెల్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. యుఎస్ఎమ్ గ్రూప్ చైర్మన్ గానూ, యుఎస్ఎమ్ బిజినెస్ సర్వీసెస్ సిఇఓగానూ వ్యవహరిస్తున్నారు. అనలిటిక్స్ డేటా సర్వీసెస్ సంస్థలో భాగస్వామిగానూ ఉన్నారు. ఐటీ పరిశ్రమపై మంచి అవగాహన , పరిచయాలు ఉన్నాయి. ఈయన బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా చేసిన ఎర్రబెల్లి దయాకర్ రావు అల్లుడు. కొత్తగా ఏర్పడబోయే మంత్రివర్గంలో సమర్థుడైన, ఐటీ రంగంలో ప్రవేశమున్న యువకుడు ఐటీ మంత్రిగా ఉంటేనే ఇప్పటివరకూ సాధించిన అభివృద్ధి ముందుకు సాగుతుంది. కానీ, కాంగ్రెస్ అధిష్ఠానం కొత్తవారికి మంత్రిమండలిలో ఎంతవరకూ చోటు కల్పిస్తుందన్నది అనుమానవే. ఎందుకంటే, నిబంధనల ప్రకారం తెలంగాణా మంత్రిమండలిలో గరిష్ఠంగా 18మందికి మాత్రవే చోటు కల్పించాలి. కానీ, పార్టీలో పదవులకోసం పోటీ పడుతున్న సీనియర్లు చాలామందే ఉన్నారు. వారిని కాదని పార్టీ అధిష్ఠానం యువకులకు ఐటివంటి కీలకమైన శాఖను ఎంతవరకూ అప్పగిస్తుందో చూడాల్సి ఉంది.

## రూర్బన్ స్కీం ద్వారా కేటాయించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భారతి హెూలీకేరీ



ఇబ్రహింపట్నం డిసెంబర్ తేదీ 7 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని కలెక్టర్ ఛాంబర్ లో రూర్బన్ స్కీం ద్వారా కేటాయించిన పనుల పై జిల్లా కలెక్టర్ భారతి హెూలీకేరీ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూర్బన్ స్కీం ద్వారా చేవెళ్ళ నియోజకవర్గం శంకర్ పల్లి మండలంలో చేపట్టిన అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం, పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, కిచెన్ షేడ్స్, పంచాయతీ భవనముల నిర్మాణం వంటి వివిధ రకాల అభివృద్ధి పనుల పై సమీక్షించారు. పూర్తి కాని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రూర్బన్ స్కీం ద్వారా కేటాయించిన పనులు పెండింగ్ లో లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్, ఈఈ పిఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ ఈడబ్ల్యూ కుమార్, ఈఈ ప్రభాకర్ రెడ్డి, శంకర్ పల్లి ఎంపీడీఓ వెంకయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చైతు "తండేల్" నుంచి సాలిడ్ ట్రీట్ రాబోతోందా?




అక్కినేని వారి యంగ్ అండ్ ఫైనెస్ట్ హీరో అక్కినేని నాగ చైతన్య మెయిన్ లీడ్ లో నటించిన లేటెస్ట్ వెబ్ సిరీస్ "దూత" కి సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చింది. దీనితో ఈ ఏడాదిలో మంచి కం బ్యాక్ ను అలాగే ఓటిటి డెబ్యూలో కూడా సాలిడ్ స్టార్ట్ ని ఇచ్చిన చైతు దీని తర్వాత తన కెరీర్ లో భారీ చిత్రం "తండేల్" ని అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే.టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ చందూ మొండేటి తెరకెక్కిస్తున్న ఈ సినిమా నుంచి మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ చిత్రం నుంచి నెక్స్ట్ మరో సాలిడ్ ట్రీట్ రాబోతున్నట్టు ఇప్పుడు బజ్ వినిపిస్తుంది. మేకర్స్ అయితే అతి త్వరలోనే ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ ని వదిలే ప్లాన్ లో ఉన్నారని తెలుస్తుంది. ఇప్పటికే దీనికి సంబంధించి షూట్ కూడా కంప్లీట్ చేసారని టాక్. మరి ఈ ఊహించని ట్రీట్ పై మరిన్ని డీటెయిల్స్ బయటకి రావాల్సి ఉంది.

## 240 దేశాల్లో..38 భాషల్లో సబ్ టైటిల్స్ తో!




ఓటీటీ అందుబాటులోకి వచ్చాక సినిమా కంటెంట్ కి హద్దులనేవి పూర్తిగా చెరిగి పోయాయి. దేశాలు.. ఖండాలు దాటి పోతున్నాయి. ప్రపంచ భాషల్లో సినిమా అందుబాటులో ఉంటుంది. ఏ భాషలో కావాలంటే ఆ భాషలో సబ్ టైటిల్స్ రూపంలో ఎంటర్ టైగన్ మెంట్ దొరుకుతుంది. తాజాగా ఇటీవలే నాగచైతన్య నటించిన దూత వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ లో రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. విక్రమ్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన సస్పెన్స్ థ్రిల్లర్ కి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎన్ని భాషల్లో అందుబాటులో ఉందో? తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఓ తెలుగు వెబ్ సిరీస్ ఇన్ని భాష ల్లో అడుతుందా? అని సర్ ప్రైజ్ అవ్వడం ఖాయం. ఈ విషయాన్ని నిర్మాత శరత్ మరార్ రివీల్ చేసారు. 240 దేశాల్లో..38 భాషల్లో సబ్ టైటిల్స్ తో సిరీస్ ప్రదర్శితమవుతోంది. ఇన్ని దేశాల్లో..ఇన్ని భాషల్లో ఓ తెలుగు సిరీస్ రిలీజ్ కావడం ఇదే తొలిసారి కావొచ్చు. ఇప్పటివరకూ టాలీవుడ్ నుంచి కూడా చాలా వెబ్ సిరీస్ లు రూపొందాయి. కానీ ఈ రేంజ్ లో ఏ సిరీస్ మార్కెట్ లోకి రాలేదు. బాలీవుడ్ వెబ్ సిరీస్ లకు దీటుగా దీన్ని రిలీజ్ చేసారు.

నాగ చైతన్యలో కొత్త నటుడ్ని పరిచయం చేసిన సిరీస్ ఇది అనొచ్చు. ఇంతవరకూ చైతన్య ఇలాంటి పాత్రలో ఏ సినిమాలో పోషించలేదు. ఆయన పూర్తిగా ఇమేజ్ చట్రం నుంచి బయటకు వచ్చి చేసిన వెబ్ సిరీస్ ఇది. కేవలం విక్రమ్. కె. కుమార్ పై నమ్మకంతోనే ధైర్యంగా రంగంలోకి దిగాడు. ఈ సిరీస్ చూసిన తర్వాత నాగార్జున కూడా థ్రిల్ ఫీలయ్యారు. ఇందులో నటించింది చైతన్యేనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేసారు.

## లేటెస్ట్..హృతిక్ "ఫైటర్" టీజర్ డేట్ ఫిక్స్..!

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా దీపికా పదుకోన్ హీరోయిన్ గా బాలీవుడ్ యాక్షన్ సినిమాల స్పెషలిస్ట్ దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ తెరకెక్కిస్తున్న మరో భారీ చిత్రమే "ఫైటర్". మరి దీని నుంచి కూడా మంచి హైప్ నెలకొనగా ఈ చిత్రం రీసెంట్ గానే ఈ చిత్రం నుంచి మేకర్స్ ఒకో స్టార్ నటుడు ఫస్ట్ లుక్ పోస్టర్స్ ని కూడా రిలీజ్ చేశారు. ఇక ఇప్పుడు అయితే ఫ్యాన్స్ కి సాలిడ్ అప్డేట్ వచ్చేసింది.దీనితో ఈ చిత్రం నుంచి అవైటెడ్ టీజర్ లాంచ్ కి ఇపుడు మేకర్స్ డేట్ ఫిక్స్ చేశారు. దీనితో ఈ టీజర్ రేపే అంటే డిసెంబర్ 8నే రిలీజ్ చేస్తున్నట్టుగా ఇప్పుడు కన్ఫర్మ్ అయ్యింది. దీనితో ఈ సినిమా టీజర్ పట్ల ఇప్పుడు అందరిలో ఆసక్తి నెలకొంది. సిద్ధార్థ్ సరికొత్త యాక్షన్ సీక్వెన్స్ లతో హాలీవుడ్ లెవెల్ లో ట్రీట్ ఇస్తాడు. లాస్ట్ టైం వార్, పఠాన్ చిత్రాల్లో కూడా తన మార్క్ చూపించాడు. మరి ఈ సినిమాకి ఎలా ఉంటుందో చూడాలి.




## నాని అంత చొరవ తీసుకుంటాడా?

ముక్కు..ముఖం తెలియని వారితో మూవ్ అవ్వడం అన్నది అంత ఈజీ కాదు. అలా మూవ్ అవ్వాల న్నా..అలాంటి వారితో స్నేహం చేసేలా ఉండాలన్నా కొన్ని ప్రత్యేక లక్షణాలనేవి ఉండాలి. రిజర్వర్డ్ గా ఉండే వాళ్లకిది అస్సలు సాధ్యం కాదు. కానీ నేచురల్ స్టార్ నాని మాత్రం ఆ టైపు కాదు అంటున్నాడు. ఆన్ సెట్స్ లోనూ కాదు ఆఫ్ ది సెట్స్ లోనూ నాని ఎంతో జోవియల్ పర్సన్ అని తెలుస్తోంది. ఇప్పటికే నానితో పనిచేసిన హీరోయిన్లు అంతా నాని ఎంత సరదాగా ఉంటాడో రివీల్ చేసిన సందర్భా లెన్నో. నాని సినిమాలో హీరోయిన్లు అంటే అతని ఇంట్లో మనుషుల్లా మారిపోతారు. తాజాగా నానిలో మరో రేర్ క్వాలిటీని కూడా బయట పెట్టాడు. ఎయిర్ పోర్టులో....ప్రయాణాల్లో పెద్దవాళ్లు పిల్లలతో ఇబ్బంది పడుతుంటే? కాసేపు నేను చూసుకుంటాను..ఇటు ఇవ్వండని చిన్న పిల్లలను తన చేతుల్లోకి తీసుకుని జోల పాడుతుంటాడుట.నేను మాట్లాడాక పెద్ద వాళ్లలోనూ ఇతడు మనవాడే అన్న అభిప్రాయం కలుగుతుంది. 'జెర్సీ'లోనూ..'హాయ్ నాన్న' లోనూ చిన్న పిల్లలతో కలిసి నటించా. చాలా సరదాగా అనిపించింది. మా అబ్బాయి జున్ను నన్ను నాన్న అని పిలుస్తుంటాడు. తను నాతో ఇంగ్లీష్ మాట్లాడటానికి ప్రయత్నిస్తుంటే అస్సలు వినను. ఆ తర్వాత వాడే



అర్థం చేసుకుని తెలుగులో మాట్లాడుతుంటాడు' అని అన్నారు.ఒకప్పుడు మహేష్ ఎంతో రిజర్వర్డ్ గా ఉండేవారు. పిల్లల ఏడుపు శబ్దం వినిపిస్తేనే అసౌకర్యంగా ఫీలైనట్లు గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. మహేష్ జీవితంలో పెళ్లి..పిల్లలు రావడంతో ఆయనలో ఆ రిజర్వర్డ్ నెస్ పోయింది. ఇప్పుడింకా అందరితో చనువుగా మెలుగుతున్నారు. సెట్స్ లో అందరితో జోకులు వేయడం...సరదాగా సెటైర్లు వేయడం..స్టేజ్ లపై డాన్సులు చేయడం ఇలా మహేష్ చాలా మార్పులన్నీ మధ్యలో వచ్చినవే.

## ఏజెంట్ కథ రాసిన రైటర్ ఏమన్నారంటే?



సురేందర్ రెడ్డి దర్శకత్వంలో అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'ఏజెంట్' మూవీ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రిజల్ట్ అందుకుందో తెలిసిందే. అఖిల్ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవెల్ లో రూపొందిన ఈ సినిమా భారీ అంచనాల నడుమ విడుదలై డిజాస్టర్ గా నిలిచింది. నిర్మాతకి భారీ నష్టాలను మిగిల్చడమే కాకుండా డైరెక్టర్ సురేందర్ రెడ్డి, రైటర్ వక్కంతం వంశీ పై కూడా ఎన్నో విమర్శలు వచ్చాయి. ఏజెంట్ కోసం అఖిల్ చాలా కష్టపడ్డాడు.అఖిల్ కి ఏజెంట్ తో కెరియర్ లోనే కోలుకోలేని దెబ్బ పడింది. ఆ రేంజ్ లో ఏజెంట్ డిసప్పాయింట్ చేసింది. ఈ మూవీకి ప్రముఖ రచయిత వక్కంతం వంశీ కథ అందించారు. కిక్, రేసుగుర్రం, టెంపర్ వంటి ఎన్నో సూపర్ హిట్ సినిమాలకు కథ అందించిన వక్కంతం వంశీ ఏజెంట్ కథ రాశారంటే చాలామంది ఇది నమ్మలేకపోయారు. అయితే తాజాగా ఇదే విషయంపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు వక్కంతం వంశీ. ఈయన దర్శకత్వంలో నితిన్ హీరోగా 'ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమా తెరకెక్కిన విషయం తెలిసిందే. డిసెంబర్ 8న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వక్కంతం వంశీకి ఏజెంట్ గురించిన ప్రశ్న ఎదురయ్యింది. రీసెంట్ గా ఏజెంట్ మూవీకి మీరు రైటర్ గా వర్క్ చేశారు. తెరమీద చూసిన కథ మొత్తం మీదేనా? అని అడిగిన ప్రశ్నకు.. సినిమా రిలీజ్ అయినప్పుడు నేను షూటింగ్ లో ఉన్నా. టీజర్, ట్రైలర్ తప్ప ఇప్పటివరకు సినిమా చూడలేదు. ఓటీటీలో వస్తే చూద్దాం అనుకుంటే అది ఇంకా ఓటీటీలో రాలేదు. నా లైఫ్ లో నేను థియేటర్లో చూడని నా ఏకైక కథ అదే. నేను స్వయంగా కథ రాసిన సినిమాను థియేటర్లో చూడలేకుండా అయిపోయానని ఇప్పటికీ సురేందర్ రెడ్డికి చెబుతూ జోకులు వేస్తుంటా'' అంటూ వక్కంతం వంశీ చెప్పుకొచ్చారు. దీంతో ఈయన చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. వక్కంతం వంశీ కామెంట్స్ పై పలువురు నెటిజన్స్ రియాక్ట్ అవుతూ వంశీ అబద్ధం చెబుతున్నారని, తాను తప్పించుకోవడానికే అలా అంటున్నారని రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.



## 'యానిమల్' జోష్ తో శ్రీవల్లి జోరు!

నేషనల్ క్రిస్ రష్మిక మందన్న ఖాతాలో 'యానిమల్' రూపంలో మరో విజయం పడింది. ఈసారి బాలీవుడ్ లో ఈ అమ్మడు సక్సెస్ దక్కించుకోవడం చాలా ప్రత్యేకమైన విషయంగా చెప్పుకోవాలి. హిందీలో ఇప్పటి వరకు రష్మిక మందన్న గుడ్ బై మరియు మిషన్ మజ్ను సినిమాల్లో నటించింది. ఆ రెండు సినిమాలు కూడా ఆమెకు నిరాశనే మిగిల్చాయి. బాలీవుడ్ లో ఎట్టకేలకు యానిమల్ సినిమాతో సాలిడ్ సక్సెస్ ను అందుకుని బోనీ కొట్టిన ఈ అమ్మడు సౌత్ లో కూడా జోరు కంటిన్యూ చేస్తుంది. యానిమల్ ఇచ్చిన జోష్ తో మరింత స్పీడ్ గా సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. ప్రస్తుతం పుష్ప 2 వంటి ప్రతిష్టాత్మక భారీ చిత్రంలో అల్లు అర్జున్ కి జోడీగా శ్రీవల్లి పాత్రలో రష్మిక మందన్న నటిస్తున్న విషయం తెల్సిందే. సుకుమార్ నుంచి పర్మీషన్ తీసుకుని మరీ తాను కొత్త సినిమాలకు కమిట్ అవుతున్నట్లుగా ఆ మధ్య ఒక చిట్ చాట్ లో రష్మిక పేర్కొంది. అందులో భాగంగా రష్మిక తాజాగా గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాను రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో మొదలు పెట్టింది. తాజాగా షూటింగ్ షురూ అయింది. ఇక రెయిన్ బో అనే చిత్రంలో కూడా రష్మిక నటిస్తున్నట్లుగా అధికారిక ప్రకటన వచ్చింది. ఆ సినిమా షూటింగ్ గురించి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూడు సినిమాలే కాకుండా నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో



రూపొందబోతున్న సినిమాలో కూడా రష్మిక మందన్న నటిస్తున్నట్లు అధికారిక ప్రకటన వచ్చింది. భీష్మ సినిమా కాంబినేషన్ లో సినిమా అంటూ ఆ మధ్య ఒక వీడియోను కూడా విడుదల చేసి మైత్రి మూవీ మేకర్స్ వారు అధికారికంగా ఆ సినిమా ను ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు ఆ సినిమాకు సంబంధించిన అప్డేట్ లేదు. త్వరలోనే ఆ సినిమా షూటింగ్ లో రష్మిక పాల్గొంటుందేమో చూడాలి. మొత్తానికి నేషనల్ క్రష్ శ్రీవల్లి రష్మిక మందన్న జోరు మామూలుగా లేదనే చెప్పాలి.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989